

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 30, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## భారీ ఎన్నికల నియమావళిని అనుసరించాలి

### డీసీపీ రవీందర్



నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

భారత ఎన్నికల నియమావళిని అనుసరించి 103 నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తహసీల్దార్ పోలీసు అధికారులతో డీసీపీ రవీందర్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కే.కృష్ణవేణి, ఏసీపీ తిరుమల్, ఆదివారం

2లో..

## ఆ కేసులో అసలు.... నిందితులెవరు..?

2లో..

- మంత్రి అనుచరుల లాబియింగ్‌లో మర్మమేంటి
- ఎవర్నో కాపాడుతున్నారంటూ గుసగుసలు



మహబూబాబాద్, అక్టోబర్29, ప్రభాతవార్త

ఇటీవల జిల్లాకేంద్రంలో మహిళల వేదింపులు, బాలికలపై లైంగిక చర్యలకు పాల్పడుతున్న పలు కేసులను చూస్తున్నాం.. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా నిందితులను తప్పించడానికి చుట్టాలుగా వాడుతున్నారు. ఆ కోవలోకి చెందిందే జిల్లాలోని ఒక మైనర్ బాలిక ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. జిల్లాకేంద్రంలోని మైనర్ బాలికపై లైంగిక వేదింపులకు గురిచేసిన నిందితున్ని రిమాండ్‌కు తరలించి ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం. పట్టణంలోని ఒక పేరు మోసిన ప్రైవేట్ పాఠశాలలో పదోవ తరగతి పూర్తిచేసుకొని ఇంటర్ మొదటి సంవత్సరం

## పోరుకు సై అంటున్న.. పార్టీలు



- కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపిలు పోటాపోటీ ప్రచారాలు
- ఓరుగల్లులో హీటెక్కిన రాజకీయం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పోరుగల్లు అయిన ఓరుగల్లు జిల్లాలో ఎన్నికల కథన రంగంలో ప్రధాన పార్టీలు పోటాపోటి ప్రచారాలతో పోరుకు సై అంటున్నాయి. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలకు ముందుగానే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో బిఆర్ఎస్ అభ్యర్థులు మొదటి దశ ప్రచారాన్ని ముగించుకొని రెండవ దశ ప్రచారానికి శ్రీకారం చట్టగా కాంగ్రెస్ సైతం అభ్యర్థులు ఖరారు కాకముందుకే ఆరు గ్యారంటీల కార్డులతో జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ అదిష్టానం మొదటి, రెండో విడుతలలో 11 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసి డోర్నకల్ నియోజకవర్గం మాత్రం పెండింగ్‌లో పెట్టింది. బిజెపి సైతం ఇంకా కొన్ని నియోజకవర్గాలకు సైతం అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. కాగా జిల్లాల్లోని తొమ్మిది నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు నువ్వా నేనా అనే విధంగా ప్రచారాన్ని ముమ్మరం చేయగా బిజెపి ప్రచారంలో వెనుకంజలో ఉంది. ప్రతిష్టాత్మకమైన ఓరుగల్లు నగరంలో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు అభ్యర్థులు ఖరారు కావడంతో నగరంలోని ఈ రెండు నియోజకవర్గాల్లో త్రిముఖ పోటి తప్పదన్నట్లు ప్రచారంలో పార్టీ అభ్యర్థులు పోటీ పడుతుండటంతో ఒక్కసారిగా ఓరుగల్లులో రాజకీయం హీటెక్కింది. కాగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ గత ఐదు పర్యాయాలుగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. మూడు పర్యాయాలు సాదారణ ఎన్నికల్లో, రెండు పర్యాయాలు ఉప ఎన్నికల్లో విజయం సాధించి తిరుగులేని ఎమ్మెల్యేగా ఎదిగినప్పటికి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తుండటంతో ఆరవ సారి గెలువడం అంత సులభం కాకపోవచ్చనే చర్చ జరుగుతుంది. కాగా కాంగ్రెస్

వివరాలు 2లో..

## పోలింగ్ కేంద్రాలకు పటిష్ట భద్రత

2లో..

**ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి**
**పోలీసు చక్ర బంధంలో ఏజెన్సీ గ్రామాలు**



- జిల్లాలో మొహరించిన స్పెషల్ పోలీసు బలగాలు
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు
- సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ ఏసీ వర్గీస్ వెల్లడి

మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ గ్రామాలలో పోలీసు కేంద్రాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికలు నెల రోజుల ముందు గానే పోలీసు బలగాలు

## 3500 బిఎస్‌సి నర్సింగ్... సీట్లు ఖాళీ



2లో..

- కఠిన నిబంధనలతో దక్కని సీట్లు
- పక్క రాష్ట్రాల్లో అర్హతల సడలింపు
- విద్యార్థులకు శాపంగా మారిన నిబంధనలు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలల బిఎస్‌సి (నర్సింగ్) విద్యను అందిస్తున్నాయి. కాళోజి నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ పరిధిలోని కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు 6500 వరకు ఉన్నాయి. ఈ ఏడాది

# పోరుకు సై అంటున్న పార్టీలు

**మొదటి పేజీ తరువాయి :**

కాగా కాంగ్రెస్ పార్టీ నుండి ఓరుగల్లు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీకి గత పది సంవత్సరాలుగా సారథ్యం వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాయిని రాజేందర్‌రెడ్డికి 2014, 2018లో టికెట్ ఆశించి భంగపడినారు. పొత్తులో భాగంగా టిక్కెట్ దక్కక పోవడంతో నిరాశ నిస్పృహలో ఉన్న నాయిని రాజేందర్‌రెడ్డికి ఈసారి కాంగ్రెస్ అధిష్టానం పశ్చిమ టిక్కెట్ ఖరారు చేయడంతో నాయిని సైతం అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలతో గత నెల రోజులుగా ప్రచారం చేస్తూ ప్రజల్లోకి దూసుకెళుతున్నారు. కాగా బిజెపి పార్టీ నుండి హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు రావు పద్మకు



బిజెపి అధిష్టానం అవకాశం కల్పించడంతో పశ్చిమలో రావు పద్మ తన బిజెపి శ్రేణులతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వరంగల్ తూర్పులో సైతం బిఆర్ఎస్ నుండి ప్రస్తుత ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కాంగ్రెస్ నుండి మాజీ మంత్రి కొండా సురేఖ బిజెపి నుండి ఎర్రబెల్లి ప్రదీప్‌రావులు ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో తూర్పులో నువ్వా నేనా అన్నట్లుగా ప్రచార హోరును కొనసాగిస్తున్నారు. కాగా పోటీ మాత్రం ఓరుగల్లు నగరం మినహా రూరల్‌లో ఉన్న పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యనే గట్టి పోటీ ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ముచ్చటగా మూడోసారి స్థానిక ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారా..? ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారా? ఓటరు దేవుళ్లపై ఆధారపడి ఉంది. కాగా రాజకీయ పరిశీలకులు మాత్రం ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ కాంగ్రెస్ 50/50 అనే ఛాన్స్ అని అంచనా వేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాలకు పటిష్ట భద్రత ..!

**మొదటి పేజీ తరువాయి**

మోహరించారు. కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున స్పెషల్ బలాలను మోహరించడం అనువణువూనా గాలింపు చర్యలు చేపట్టారు. పసరా నుండి తాడ్వాయి వరకు గల హైవే రోడ్డు వెంబడి నుండి ప్రతి కల్వర్ట్‌ను పరిశీలించారు. తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్, పసరా సీఐ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా విభాగం అధికారి ఈసీ వర్గీస్ పర్యటించడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ క్రమంలో ప్రతి మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అధికారులు పలు మార్లుగా సందర్శించి పరిశీలించారు. అయినప్పటికి కేంద్ర బలగాల్లో ప్రత్యేక అధికారి అయిన వర్గీస్ సందర్శించడం పోలింగ్ కేంద్రాలను పటిష్టంగా పరిశీలించి భద్రత



చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎవరి ప్రలోభాలకు లొంగవద్దని, చైతన్యమైతేనే గ్రామ భవిష్యత్తుకు దోహదపడే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. వివిధ పార్టీల వాళ్ళు ఎన్నికల సమయంలో వస్తూ ఏదో ఇస్తామని, ఏదో చేస్తామని ప్రలోభాలు పెడతారని, అటువంటి వారికి లొంగకుండా ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. పోలీసు బలగాలను భారీ ఎత్తున కేంద్ర ప్రభుత్వం మోహరించిందని అన్నారు. స్పెషల్ పార్టీ బలగాలు అనువణువూనా గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో హైవే రోడ్డు వెంబడి గ్రామాలలోని రోడ్ల వెంబడి పోలీసులు కవాతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ పోలీసులు, సివిల్ పోలీసులు సాంబయ్య, పూజారి రమేష్, హెడ్ కానిస్టేబుల్స్ వెంకన్న, చింతా నారాయణ, హోం గార్డులు, మహిళా ఎస్సై, మహిళా కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఎన్నికల నియమావళిని అనుసరించాలి

*నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

భారత ఎన్నికల నియమావళిని అనుసరించి 103 నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తహసీల్దార్ పోలీసు అధికారులతో డీసీపీ రవీందర్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కే.కృష్ణవేణి, ఏసీపీ తిరుమల్, ఆదివారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమా వేశం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిని, ఆర్డీవో కృష్ణవేణి మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు 62 ఉన్నాయని వాటి జాబితాను జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేస్తూ ఎన్నికల నిర్వాహణలో భాగంగా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై



పోలీసు అధికారులు రాజకీయ పార్టీల ప్రతి నిధులతో చర్చించడం జరిగిందన్నారు. వివిధ రాజకీయ పార్టీల సభలు సమావేశాలకు పర్మి షన్స్, వాహనాల అనుమతికి భారత ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటిస్తూ, ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు సహకరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఎన్నికల ప్రచారం నిర్వా హణలో భాగంగా సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసుకోకుండా జాగ్రత్త వహించవలసిందిగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియ జేశారు. రాజకీయ పార్టీల ప్రచారంలో పరస్పరం అల్లర్లు జరిగే ప్రదేశాలపై తగు సూచనలు సలహాలు ఎప్పటి కప్పుడు పోలీ సులకు సమాచారం అందిస్తూ ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరగ కుండా ఎన్ని కలను ప్రశాంతంగా నిర్వహించు టకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు సహకరించాలని డీసీపీ రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్, పోలీసు అధికారులు, నియోజక వర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తా

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ఆఫీసర్స్ అభివృద్ధి ఎల్లప్పుడు కృషి చేస్తానని తమ సంపూర్ణ మద్దతును తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేసిన క్లబ్ సభ్యులకు వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ కృతజ్ఞతాభివందనలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ అభ్యర్థి వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ దొంతి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవం తీర్మాణం చేసిన వరంగల్ ఆఫీసర్ క్లబ్ సభ్యులు. తదనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి ఎల్లప్పుడు కట్టుబడి ఉన్నానని క్లబ్‌లోని సభ్యులు చాలా మంది నాకు అత్యంత ఆప్తులు ఉన్నారని తెలుపుతూ ఎన్నికలు వచ్చాయని కాకుండ ప్రతి ఒక్కరితో నాకు వ్యక్తిగత అనుబంధం అప్యాయతలు ఉన్నాయ న్నారు. రానున్న ఎన్నికల్లో మీ మద్దతు పాటు మీ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి భారీ మెజారిటీతో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్‌రెడ్డి, వెంక టేశ్వర్‌రెడ్డి, పాపిరెడ్డి, కేశవరావు, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, నల్లా రాజిరెడ్డి, సిహెచ్‌రాజిరెడ్డి, పురుషోత్తంరెడ్డి,



రాజ్‌కు మార్‌అగర్వాల్, క్రెడై ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, డా.ప్రవీణ్, డా.జనార్ధన్, మనోహర్‌రావు ఆఫీసర్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ కేసు గోప్యత వెనుక
# పలు అనుమానాలు..?

**మొదటి పేజీ తరువాయి :**

చదువుతున్న విద్యార్థిని పదోవ తరగతి చదివిన సమయంలో తన స్నేహితురాలు ఇంటికి వెళ్లే క్రమంలో తండ్రి వయస్సు ఉండే వ్యక్తి మాయ మాటలతో లోబర్చుకొని లైంగిక వేదింపులకు పాల్పడడం జరిగిందని దీనిపై బాధితురాలి కుటుంబ సభ్యులు పిర్యాదు చేయగా ఈ నెల 14న సదరు వ్యక్తిని పూర్తిస్థాయిలో విచారంచి రిమాండ్‌కు తరలించినట్లుగా విశ్వసనీయ సమాచారం. విచారణ జరిపిన పోలీస్ అధికారులు కేసు నమోదు చేసిన సమాచారాన్ని తెలియజేయకపోవడం అసలు దీని వెనుక నిందితుడు పేరు మోసిన పాఠశాల యాజమాని కూడా ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపైన రాష్ట్ర మంత్రి అనుచరులు లాబియింగ్ చేసి సదరు పాఠశాల యజమానిని తప్పించారని చర్చించుకుంటున్నారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే బాదితుల సమాచారాన్ని గోప్యంగా ఉంచి నిందితున్ని మాత్రం మిడియా సమక్షంలో హాజరుపర్చడం జరిగేది.(ఇలాంటి తప్పులు జరుగకుండా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం) కాని ఈ కేసులో మాత్రం గుట్టుచప్పుడు కాకుండా పోలీస్ అధికారులు వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తుంది.

## శ్రద్ధాంజలి ఘటించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క

*మంగపేట రూరల్ ప్రభాతవార్త:*



మంగపేట మండలం, రమణక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, అమ్మ కోడం రమక్క ఇటీవల మరణించగా ఆమె దశదినకర్మకు హాజరై వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3500 బిఎస్‌సి నర్సింగ్ సీట్లు ఖాళీ

**మొదటి పేజీ తరువాయి :**

వరకు ఉన్నాయి. ఈ ఏడాది కేవలం 3000 సీట్లు మాత్రమే భర్తీ కాగా మిగిలిన 3500 సీట్లు రెండు సార్లు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించిన తరువాత కూడా ఖాళీగా ఉన్నాయి. మొదటి వెబ్ కౌన్సిలింగ్ అక్టోబర్ 1 నుండి 04 వరకు జరగగా రెండవ కౌన్సిలింగ్ 14 నుండి 17 వరకు నిర్వహించారు.ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ బిఎస్‌సి (నర్సింగ్)అడ్మిషన్స్ కొరకు చివరి తేదీ 31.10.2023 అని సర్కులర్ జారీ చేసింది. అడ్మిషన్స్ యొక్క తేదీలను పొడగించమని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఇంటర్ బైపీసీ కోర్సులో సాధించిన మార్కుల ఆధారంగా కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ బిఎస్‌సి (నర్సింగ్) ప్రవేశాలు నిర్వహిస్తోంది.ఈ సంవత్సరం కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ అడ్మిషన్ ప్రక్రియను మార్చి కన్వీనర్ కోటా సీట్లకు 63000 వరకు ఎంసెట్ ర్యాంకును మరియు మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు ర్యాంకును ఇండియన్ **నర్సింగ్ కౌన్సిల్ మార్గదర్శకాల ప్రకారం ప్రవేశపెట్టింది.**

బిఎస్‌సి (నర్సింగ్) కోర్సును ఎంచుకునే విద్యార్థులు మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందినవారని మరియు ఎంసెట్ కోచింగ్‌లో తగిన వనరులు మరియు సమాచారం లేకపోవడం వలన మన రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పైన ర్యాంకు సాధించలేక ఎంపిక కాలేకపోయారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, మరియు అనేక రాష్ట్రాలు అడ్మిషన్ ప్రవేశ అర్హతలను సడలించాయి. ర్యాంక్ ఆధారంగా లేకుండా ఎంసెట్, నీట్ పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి బిఎస్‌సి (నర్సింగ్) కోర్సు చేయుటకు అవకాశం కల్పించిన విద్యార్థులకు సహకారం అందించారు. బిఎస్‌సి నర్సింగ్ అడ్మిషన్ ప్రమాణాలను సడలించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, మరియు కాళోజీ నారాయణ యూనివర్సిటీని మన రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులు అభ్యర్థి స్తున్నారు. విద్యా సంవత్సరంను రక్షించాలని పేద, గిరిజన విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నగరంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సందర్భంగా వరంగల్ మహా నగరంలో పలు చోట్ల ముమ్మరంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఉన్న చెక్‌పోస్టుల వద్ద జిడబ్ల్యుఎంసి అడిషనల్ డైరెక్టర్ వెంకన్న తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేటలో జోరుగా పార్టీ పిరాయింపులు

## పోటా పోటీగా కండువాలు కప్పతున్న నాయకులు

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఎన్నికల ప్రకటణ వెలువడిన నాటి నుండి నర్సంపేటలో పార్టీ పిరాయింపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలను పార్టీలో చేర్పించుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. గత పది రోజుల నుంచి నిత్యం పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో పార్టీ పిరాయింపులు కొనసాగుతుండటంతో పిరాయింపుల జోరు చర్చఒక స్థాయిని మించి జరుగుతుంది. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలకు పార్టీ పిరాయింపులు జరుగుతున్నాయి. సెకండ్ క్యాడర్ నాయకులు కార్యకర్తలను పార్టీల్లో చేర్పించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల మన్ననలను పొందడం కోసం పోటాపోటిగా చేరికలు జరుగుతున్నాయి. డివిజన్‌లోని ఆరు మండలాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు నువ్వెంత అంటే నేనెంత అనే రీతిలో పోటీలు పడుతూ చేరికలు చేర్పిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికగా నిత్యం రెండు మూడు గ్రామాల నుంచి కార్యకర్తలు ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు సుమారు ఒక నెల రోజుల పాటు విస్తృత కార్యక్రమాలు చేపట్టి ప్రచారాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించి కండువా కప్పి ఆహ్వానించారు. ఇదిలా ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీలో సైతం చేరికలు ఊపందుకున్నాయి. వారం రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఊహించని పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరి పరకాల టిక్కెట్ దక్కించుకోవడంతో ఇంత కాలం ఆయనను నమ్ముకొని పనిచేసిన పాత టిడిపి క్యాడర్, బిజెపి కార్యకర్తలకు ఏమి చేయాలో తోచక ఇటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో చేరుతున్నారు. నోటిఫికేషన్‌ల ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళితబంధు, గృహలక్ష్మి, బీసీ, మైనార్టీ రుణాల పేరుతో భారీగా చేరికలు చేపట్టారు. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో ఇతర పార్టీల నుంచి పథకాలు ఇస్తామంటూ చేర్పించుకొని జాబితాలు సైతం తయారు చేశారు. ఈ లోగా ఎన్నికల నోటిఫికేషన్



రావడంతో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరు తిరిగి వారి సొంత గూటిలోకి వెళ్లిపోతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా దొంతి మాధవరెడ్డి పేర్లు ఖరారు కావడంతో వీరి ఇరువురు పోటాపోటిగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో పార్టీ పిరాయింపులు జరుగుతున్నాయి. ప్రతిపక్ష నాయకుడైన దొంతి మాధవరెడ్డి ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో పాటు, స్థానిక ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రచారం చేస్తూ కార్యకర్తలను తన పార్టీలో చేర్పించుకుంటుండగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా వందల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం ఇస్తే సంపూర్ణ అభివృద్ధి చేసి చూపిస్తానని చెబుతూ ఇతర పార్టీల నాయకులను ఆకర్షిస్తున్నారు. వారం రోజుల నుండి రాజకీయాల పరిణామాలను పరిశీలిస్తే నిత్యం ప్రతి గ్రామం నుండి చోటామోటా నాయకులు, కార్యకర్తలు పార్టీ పిరాయింపులు చేస్తున్నారు. రెండు పార్టీల సోషల్ మీడియా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారాలు చేసుకుంటున్నారు. ఏదేమైనా నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్యనే ప్రధాన పోటి ఉంటుందనే సందర్భాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయకముందే పరిస్థితులు ఈవిధంగా ఉంటే ఇక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

## ఎమ్మెల్యే పెద్ది గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎన్నికల ఇంచార్జి రైతుబంధు సమితి రైతు డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట నెంబర్‌వన్ కాలనీలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి కందికృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, జడ్పిటిసి పత్తినాయక్, మాజీ ఎంపిపి జక్క అశోక్, జడ్పికోఆప్షన్ సభ్యులు రఫి, మండల రైతు బందు సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, సర్పంచ్ మల్లయ్య, మాజీ



జడ్పిటిసి రామ్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ కృష్ణచైతన్యరెడ్డి, ఎంపిటిసి శ్రీను, యూత్ కన్వీనర్ మూడు రమేష్, నర్సింగరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు సైనికుడిలా పాటుపడాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని మైసంపల్లి, జాఫర్‌పల్లి, కేశవపురం గ్రామాల్లో ఆదివారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలు మరొక సారి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదరించి గెలిపించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రేవూరి నారాయణరెడ్డి, అంబరగొండ సుమలత, నరేందర్, రేవూరి సురేందర్‌రెడ్డి, వనమాల, మాజీ సర్పంచ్, వైనాల మురళి, నాయకులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, నగేష్, బొంతల సాయికుమార్, రాజేశ్వర్‌రావు, రాంబాబు, సుధాకర్, శివ, దిలీప్, అశోక్, మదుకర్, శ్రీను, భాస్కర్, కొమురయ్య, రాజు, సమ్మయ్య, అనిల్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## బెల్టు షాపులపై పోలీసుల దాడులు

గార్ల, అక్టోబర్29 ప్రభాతవార్త:



మద్యం బెల్టుషాపులపై పోలీసులు దాడులు చేసిన సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధి పుల్లూరు పంచాయితీ లింగ్యాతండాలోని ఒకిరాణం షాపులో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా అమ్మకానికి నిల్వఉంచిన 15బీరుబాటిల్స్, మద్యంబాటిల్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. సంబందిత షాపుయజమాని బోడలక్ష్మణ్‌పై కేసునమోదు చేసినట్లు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

## చికిత్సపొందుతు యువకుడు మృతి

గార్ల, అక్టోబర్29 ప్రభాతవార్త:



ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందిన విషా దసంఘటన ఆదివారం మండలంలో జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలి పిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కోట్యానాయక్ తండా గ్రామానికి చెందిన మూడ్ దేవేంద ర్(28) యువకుడు ఈనెల13న ద్వి చక్ర వాహనంపై ఖమ్మం వెళ్తుండగా మంచుకొండ సమీపంలో ప్రవ ాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందాడు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులను పోషించాలని అనుకున్న కొడుకుకాస్త కానరాని లోకాలకు వెళ్ళడాని తల్లిదండ్రులు మృతదేహంపై పడిరోదిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించాయి. యువకుడు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## బిఆర్ఎస్‌లో చేరిన సింగిల్ విండో చైర్మన్

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ పల్లె నాగిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యేశానంపూడి సైదిరెడ్డి సమక్షంలో ఆదివారం వేపలసింగారంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన నాగిరెడ్డికి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సముచిత ప్రాధాన్యత ఇస్తామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో రెక్కల శంభిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె. మన్సూర్ అలీ ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మనూ ్సర్ అలీ మాట్లాడుతూ జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమె ్మల్యే సైదిరెడ్డి ఆహ్వానం మేరకు 2018లో పార్టీలో చేరిన తనకు పార్టీలో ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఎంపి, ఎమ్మెల్యే, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసినా పార్టీపరంగా తగిన గుర్తింపు లేకపోవడంతో ఆవేదనతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపి బడుగుల లింగయ ్య యాదవ్‌కు, స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి పంపినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే కార్మికుల, పేదల సంక్షేమం సాధ్యమని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఐఎన్‌టియుసి అనుబంధ వీధి వ్యాపారులు, చిరువ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, చిరువ్యాపారులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నాగమణి, సంజయ్, మహవీర్, కృష్ణవేణి తదితరులు

# కాటారం వార్త

## అజ్ఞాతంలో ఉండి మావోయిస్టులు సాధించేది ఏమి లేదు

**-కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్**

**-అజ్ఞాత మావోయిస్టు అన్నె సంతోష్ కుటుంబానికి వస్తువుల పంపిణీ**

*కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



కాటారం మండలం దస్తగిరిపల్లిలో నివాసం ఉంటున్న అజ్ఞాత మావోయిస్టు అన్నె సంతోష్ కుటుంబ సభ్యులకు ఆదివారం కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ దస్తులు, నిత్యావసర వస్తువులు అందించారు. కాటారం మండలం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు అన్నె సంతోష్ గత కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యులను వదిలి మావోయిస్టు పార్టీలోకి వెళ్లి పనిచేస్తున్నాడు. దీంతో తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ అభజనవ్ అజ్ఞాత మావోయిస్టు కుటుంబ



సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ..అజ్ఞాత మావోయిస్టులు సాధించేది ఏమిలేదని, సంతోష్ ఎక్కడ ఉన్న జనజీవన స్రవంతిలో కలిసి, ప్రశాంత జీవనం గడపాలని అన్నారు. తనపై ఆధారపడిన తల్లిదండ్రుల కోసం మావోయిస్టు పార్టీని వీడి లొంగిపోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాటారం-2 ఎస్ఐ సురేష్, శిక్షణ ఎస్ఐ ప్రసాద్, గ్రామస్థులు ఐలి రాజబాపు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపిలో చేరిన చల్ల నారాయణ రెడ్డి

**-బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిక**

*కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి ఆదివారం బిజేపి తీర్థం పుచ్చుకున్నారు. కేంద్రమంత్రి, బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో చల్ల నారాయణ రెడ్డి, వారి అనుచరులు బిజేపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి కిషన్‌రెడ్డి బిజేపి కండువాలు కప్పి స్వాగతించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున మంథని ఎమ్మెల్యే టికెట్ ఆశించిన చల్ల నారాయణ రెడ్డి వారికి టికెట్ రాకపోవడంతో మనస్థాపం చెంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. గత కొన్ని రోజులుగా మంథని నియోజకవర్గంలో బిజేపిలో చల్ల నారాయణ రెడ్డి చేరుతున్నాడనే ప్రచారం జోరందుకుంది. అదేవిధంగా మంథని బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కూడా రానుందని నియోజకవర్గంలో, ఈప్రాంత బిజేపి శ్రేణుల్లో చర్చించుకున్నారు. ఇన్ని రోజులు బిజేపి పార్టీ కోసం పని చేసిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి విషయంలో బిజేపి నాయకులు కొంతమేరకు నిరాశకు గురయ్యారు. కాగా బిజేపి అధిష్టానం మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరికి అవకాశం కల్పిస్తుందో వేచి చూడాల్సిందే.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం**

**-సిఎం బిసీని ప్రకటించడం గొప్ప నిర్ణయం**

**-భూపాలపల్లిలో బిజేపి జెండాను ఎగుర వేస్తాం**

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తోందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని జూకల్ ఫంక్షన్ హాల్‌లో బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన బూత్ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు నూకలు చెల్లాయని అన్నారు. 6గ్యారంటీల మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న కాంగ్రెస్‌రు ప్రజలు నమ్మబోరని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మోసాలను, ప్రజలు, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు గ్రహించారని, ఆపార్టీకి ఓట్లు వేసే పరిస్థితిలో ఓటర్లు లేరన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలం పాటు సీఎం కేసిఆర్ రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల అకాంక్షలను కాలరాస్తూ సిఎం కేసిఆర్ కుటుంబ పాలన కొనసాగించారని విమర్శించారు. రైతులకు సబ్సీడిపై ఎరువులు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత పిఎం మోడీకి దక్కుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛభారత్, రైతాంగానికి పంటలకు పెటుట్బడి కింద ఎకరాలకు రూ.4వేలు అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సడక్ యోజన పథకం ద్వారా రోడ్ల నిర్మాణం, కరోనా వైరస్ నివారణకు ఉచిత టీకాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహిళా సంఘాలకు రుణాలను అందిస్తూ, 33శాతం రిజర్వేషన్‌లు కల్పించిన ఘనత కూడా పిఎం మోడీదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఎవరూ గెలిచినా సిఎం కేసిఆర్ మోచేతి నీళ్ల తాగాల్సిందేనని ఎద్దేవా చేశారు. మహిళగా తన అభ్యర్థిత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు అవీర్వదీస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లిలో బిజేపి జండా ఎగరడం ఖాయమని జోష్యం చెప్పారు. పిఎం మోడీ తెలంగాణ రాష్ట్ర సీఎం అభ్యర్థిని బీసి వర్గానికి కేటాయించడం గొప్ప నిర్ణయంగా అభివర్ణించారు. తన గెలుపు కోసం బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు శక్తి వంచనా లేకుండా కృషి చేయాలని కోరారు. అనంతరం కీర్తిరెడ్డి గెలుపు కోసం ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో రాష్ట్ర జిల్లా నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్, కన్నం యుగేంధర్, చదువు రామచంద్రా రెడ్డి, మోరే రవీందర్ రెడ్డి, తోట ప్రసాద్, శశి, రాజేందర్, సత్యవతి, చాడ రఘునాథ్ రెడ్డి, మాచర్ల రఘు, గజనాల రవీందర్, మైదం శ్రీకాంత్, సాదా సదానందం, శ్రీహరి, గుండా సురేష్, బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలీసుల ముమ్మర తనిఖీలు

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఆదివారం మండలంలోని నవాబుపేట రహదారిపై చిట్యాల ఎస్ఐ జంగిలి రమేష్ తమ సిబ్బందితో కలిసి వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50వేల కన్నా డబ్బులు ఎక్కువగా ఉంటే సరైన ధృవపత్రాలు సమర్పించి తీసుకెళ్లాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా పట్టుబడిన రూపాయలు ఎలక్షన్ కోడ్ అయిపోయాక మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈతనిఖీల్లో కానిస్టేబుల్ అస్లాం, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## పోలీంగ్ బూత్‌లను పరిశీలించిన సిఐ వేణుచందర్

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త*




మండలంలోని నవాబుపేట, జూకల్, చల్లగరిగ, చిట్యాలతో పాటు పలు గ్రామాలలోని ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలీంగ్ బూత్‌లను ఆదివారం చిట్యాల సిఐ దాసరపు వేణుచందర్, ఎస్ఐ జంగిలి రమేష్‌లు పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పకడ్బందీగా బందోబస్తు చేపట్టేందుకు తగు చర్యలు చేపడుతున్నారు. వారివెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలపై అవగాహన

**-కాటారం సబ్ డివిజన్ మండలాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం**

**-పంకెనలో ఆరు గ్యారంటీలపై ప్రత్యేక అవగాహన కల్పించిన దుద్దిళ్ల శ్రీనుబాబు**

*కాటారం/మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై కాటారం సబ్‌డివిజన్ మండలాలైన కాటారం, మహాముత్తారం, మహాముత్తారం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఆదివారం కాటారం మండలంలోని రేగులగూడెం, మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి, పలిమెల మండలంలోని పంకెన గ్రామంలో శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ప్రత్యేక ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ విజయభేరి సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు తిరుగుతూ కార్డులను ప్రజలకు అందజేశారు. ఈకార్యక్రమంలో కాటారం, మహాముత్తారం, పలిమెల ఎంపిపిలు పంతకాని సమ్మయ్య, రత్నం సుబద్ర, కురుసం బుచ్చక్క, డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, కుంభం రమేష్ రెడ్డి, రేగులగూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు, బండి రమేష్, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి

**-కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**-కాకతీయ గడ్డపై కమలం పువ్వు జెండా ఎగురవేస్తాం**



*ప్రభాతవార్త- బాలసముద్రం:*

కేసిఆర్ ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే బాధ్యత పోలింగ్ బూత్ అధ్యక్షులదే అని రానున్న ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తామని వరంగల్ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం వడ్డెపెల్లి చెరువుకట్టవద్ద వాకర్స్‌ని కలిసి బిజెపికి మద్దతు తెలియజేయాలని అడిగారు. అనంతరం ఉదయం కాజిపేట దర్గా, సాయంత్రం న్యూశాయంపేటలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం హన్మకొండ హంటర్‌రోడ్డు, డీన్‌దయాల్‌నగర్‌లోని బిజెపి హన్మకొండ జిల్లా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ అధ్యక్షతన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు, ఆ పై స్థాయి నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని హాజరై నాయకులకు కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలంటే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిందే అని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి క్షేత్రస్థాయిలో చాలా బలంగా ఉందన్నారు. ఈ సారి ఎన్నికల్లో కల్లకుర్తిలో బిజెపి విజయం తథ్యమన్నారు. తెలంగాణలో కేసిఆర్ కుటుంబం తప్ప వేరే కుటుంబం ఏది కూడా సుఖంగా లేదన్నారు. కేసిఆర్‌కు ఓటు వేసిన పాపానికి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వారందరు కేసిఆర్‌ను ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్లను వారికి ఇవ్వలేని చేతగాని ప్రజాప్రతినిధులు ఇక్కడ ఉన్నారన్నారు. ఇక్కడి అధికార పార్టీ ఎమ్మెల్యే కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంబకోనాలకు కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి మరి ఒకరిపై మరొకరు కబ్జాదారులు అంటూ తిట్టుకుంటున్నారన్నారు. బిజెపి అధికారంలోకి లేకపోతేనే నగర అభివృద్ధికి ఎన్నో చేసిందన్నారు. ప్రజలు బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడుతామన్నారు. నిజాయితి మార్గంగా అభివృద్ధే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నాం. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్, రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్, దేషిని సదానందం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు బైరి లక్ష్మి, రావుల కోమల, చాడ స్వాతి, గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిల ఓటమే సిపిఐ లక్ష్యం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపిల ఓటమే లక్ష్యంగా పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వరంగల్ శివనగర్‌లోని సీపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవనంలో పార్టీ జిల్లా సమితి సమావేశం జరిగింది. పరికిరాల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నియంతృత్వ పాలన సాగించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఎన్నికల ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పార్టీలను ఇంటికి సాగనంపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు



షేక్ బాషుమియా, పనస ప్రసాద్, నాయకులు అక్కపెల్లి రమేష్, బుస్స రవీందర్, గన్నారపు రమేష్, గంపెల్లి మునీశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

## వినయన్న గెలుపుకు కృషిచేద్దాం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

వినయన్న గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేద్దామని సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. ఆదివారం అభిరామ్ గార్డెన్‌లో 31వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ ఇంచార్జి సుందర్‌రాజ్‌యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఇంటింటికి బిఆర్ఎస్ మేనిఫేస్టోను తీసుకెళ్లాలని సూచించారు. కేసిఆర్ అందించిన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలవాలని తెలిపారు. పార్టీ నాయకులు అందరు సమన్వయంతో కలిసి వినయన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. అదే సమయంలో ప్రతిపక్ష నాయకుల కుట్రలను బలంగా తిప్పికొట్టాలని సూచించారు. తొమ్మిదేండ్ల కాలంలో పార్టీ



చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటరుకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగ మల్లేషం, మార్జి కార్పొరేటర్, ఇంచార్జి జోరిక రమేష్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ శివశంకర్, డివిజన్ అధ్యక్షులు వెంకన్న, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కంచుకోట పరకాల

**- పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను**

*పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

పరకాల బిఆర్ఎస్ పార్టీ కంచుకోట అని ప్రతి కార్యకర్త ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరించాలని పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను అన్నారు. ఆదివారం పట్టణంలోని 49, 51, 55, 56, 57, 58, 59 పోలింగ్ బూత్ కమిటీల సన్నాహక సమావేశం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ పార్టీకి చెంది మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతిఇధులు, సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీను మాట్లాడుతూ పరకాల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమ్వయంతో పనిచేస్తూ ధర్మారెడ్డి గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. సీఎం కేసిఆర్ పాలన రామారాజ్యంగా ఉన్నదని, చిన్న సన్నకారు రైతుల నుంచి పేద మధ్యతరగతి అగ్రవర్ణాల ప్రజల వరకు అందరికి సమన్యాయం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ అని కొనియాడారు. ప్రజల్లో బిఆర్ఎస్ మద్దతు మరింత పెంచేలా, ఎన్నికల్లో భారీ విజయం సాధించేలా కార్యకర్తలు సైనికుల్లా ప్రచారం చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత అభివృద్ధి చేసిందో కార్యకర్తలే ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో దళితబంధు కన్వీనర్ సోదా రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, నిప్పాని సత్యనారాయణ, పావుశెట్టి వెంకటేశ్వర్లు, బండి సారంగపాణి, పట్టణ కమిటీ సభ్యులు బొచ్చు జెమిని, దుంపేటి నాగరాజు, నక్క చిరంజీవి, యూత్, నాయకులు, మొలుగూరి శ్రీనివాస్, దుప్పాటి సుజన్, రణదేవ్, మునిగంటి విష్ణువర్ధన్, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, శనిగరపు రజిని నవీన్, బండి రాణి, సదానందం, వార్డు కమిటీల అధ్యక్షులు ఒంటేరు శరత్‌బాబు, మార్త విక్రమ్ ఏరుకొండ అవినాష్‌గౌడ్, బొచ్చు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్‌లోచేరి బిజెపి అధ్యక్షుడు

*పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని 2వ వార్డు బిజెపి అధ్యక్షులు పార్టీకి రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాభీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని, సంక్షేమ పథకాల్లో తెలంగాణ నెంబర్ వన్ అని, బిజెపి పార్టీ పాలిస్తున్న రాష్ట్రంలో 24 గంటల కరెంటు, రైతుబీమా, రైతుబందు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తెలంగాణరాష్ట్రానికి బిజెపి తీరని అన్యాయం చేస్తుందనాĺ్రఉ. ప్రజలందరు బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గమనించాలన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచాలని పెట్రోల్, డిజిల్ ధరలు పెంచిన బిజెపి ఓట్లు ఎందుకు వేయాలని అన్నారు. కేంద్రంతో సహా రాష్ట్రాల్లో అధికారంలోకి ఉన్న బిజెపి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కొత్తగా ఇక్కడ చేసేదేమిలేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బిజెపి నైజమని, ఆ పార్టీతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

*రాయపర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎవిఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం వర్ధన్నపేట డివిజన్



పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఏసీపీ రఘు చందర్, ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్‌తో పాటు పలువురు పోలీస్ కానిస్టేబుల్లు, యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఏసీపీ రఘుచందర్ చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, వర్ధన్నపేట, రాయపర్తి, జఫర్‌గాడ్, ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, విజయ్‌కుమార్, మహేందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

*రాయపర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మండలం శివరాంపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని చిత్రపటానికి నివాళ్లర్పించి బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. రాయపర్తి మండల ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహనాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీం, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పేదల అభివృద్ధి ప్రధాత ఓంకార్

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నర్సంపేట అభివృద్ధి ప్రధాత ఓంకార్ అని సామాజిక రాజకీయ ఆర్థిక విశ్లేషకులు ప్రొఫెసర్ మరింగంటి యాదగిరాచార్యులు అన్నారు. ఆదివరాం అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతి సందర్భంగా ఓంకార్ భవన్ ఆవరణంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన మనువాదం రాజ్యాంగం ఎన్నికల్లో మన కార్తవ్యం అనే అంశంపై సదస్సు జరిగింది. కష్టజీవుల పక్షాన తన జీవితాన్ని సర్వం త్యాగం చేసి నర్సంపేట అభివృద్ధికి ప్రజల చైతన్యానికి బీజం వేసిన ఆదర్శ జీవి అసెంబ్లీ టైగర్ మదికాయల ఓంకార్ అని ఆయన ఆశయ సాధనలో భాగంగా మతోన్మాద బిజెపి అవినీతి టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను తుదముట్టించాలని సామాజిక రాజకీయ ఆర్థిక విశ్లేషకులు ప్రొఫేసర్ మరింగంటి యాదగిరాచార్యులు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంటల పేదలు ఆయన చిత్రపటాన్ని ఎర్రజెండాలు ధరించి భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, యూపిఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ



రాజమౌళి, పార్టీ జిల్లా నాయకులు నుంచు జగదీశ్వర్, సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి, సొల్లేటి సీతారాములు, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా నాయకులు మార్త నాగరాజు, పార్టీ డివిజన్ నాయకులు బుడిమె సురేందర్, గిశపాక కొమురయ్య అనుమాండ్ల రమేష్, చెక్కు వెంకటయ్య, సుకినె శంకరయ్య, అల్లిసాబ్ స్టాలిన్, గాదగోని బాబు, ఐలోని మోటం సురేష్, సాంబయ్య, మహేష్, రతన్, సతీష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తానన్న ఎమ్మెల్యే పెద్ది మాటలు నీటిమూటలు

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణాన్ని జిల్లా కేంద్రంగా మారుస్తానన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాటలు నీటి మూటలు అయ్యాయని నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ ఎద్దేవా చేశారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని 21, 23వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ఆరు పథకాలు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ఇంచార్జి వేముల సాంబయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు చెప్పడంతో పాటు దొంతి మాధవరెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతరం పట్టణంలోని శివాలయంలో దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్, క్లస్టర్ ఇంచార్జి వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ గత ఎన్నిలకు ముందు కాలేశ్వరం ప్రాజెక్టు చూపిస్తానని నర్సంపేట నుంచి ప్రజలను తరలించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్వన్‌రెడ్డి మొన్న కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ని నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తానని లక్ష కోట్లను గోదావరిలో కలిపి కేసీఆర్ కుటుంబం బాగుపడిందని



అన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి బిఆర్ఎస్ నాయకులు పథకాలు ఇస్తామంటూ డమ్మీ చెక్కులు ఇస్తాని గత ఎన్నికల్లో కూడా బీసీ లోన్ల చెక్కుల పేరుతో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న తర్వాత చెక్కుల ఊసు ఎత్తలేదని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మోసపూరిత వాగ్ధానాలను తప్పికొట్టి బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, కార్యదర్శి గొర్రె నవీన్, నాంపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, విద్యార్థి సంఘం నాయకులు కటారి ఉత్తమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమ అమరుల స్మారక సభలు విస్తృతంగా జరపండి

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



భారత విప్లవోద్యమ అమరుల స్మారక సభలు విస్తృతంగా జరపాలని ప్రజలకు సీపిఐఎంఎల్ ప్రజాపతంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్రసూరి పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ఎనిమిది దశాబ్ధాల పార్లమెంటరీ పాలనలతో ప్రజల మౌళిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని తెలిపారు. దేశ పౌరులకు ఉచిత విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు, ప్రజలకు ఉచిత వైద్యం అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని తెలిపారు. కుల, మత, ఆర్థిక అసమానతలు రూపుమాపకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడి రాష్ట్రంలో కేసిఆర్‌లు తమ పది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో వీరి మోసాలను ప్రజలంతా సంఘటితంగా నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, డివిజన్ నాయకులు అలువాల నరేష్, ప్లీవ ప్రజా సంఘాల నాయకులు అల్లం నారాయణ, మనోహర్, రాజేందర్, బ్రహ్మాచారి, శేఖర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

ఖానాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎంపిపి వేములపల్లిప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ అన్నారు. ఆదివారం ఖానాపురం మండల కేంద్రంలో గ్రామ దేవత బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. అడుగడుగునా నర్సంపేట ప్రాంతాన్ని అభివృద్ధి ఏసిన పెద్దన్న భారీ మెజార్టీ అంటున్న ప్రజానీకం, మన వీధిలో, మన గల్లిలో సీసీ రోడ్లు వేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. అభివృద్ధికై జై కొడతాం అంటున్న మండల కేంద్రం ప్రజానీకం, కరోనా కష్టకాలంలో మనలో ఒక్కడిగా మనకు అండగా ఉన్న నాయకుడు పెద్దికి అండగా నిలబడుదామన్నారు. నాలుగేండ్ల కష్టకాలంలో మనలో ఒక్కడిగా మనకు అండగా ఉన్న నాయకుడు పెద్దికి అండగా నిలబడుదామన్నారు. నాలుగు ఇండ్లలో పండి ఎన్నికలు అవగానే ఓట్లు అడిగే నాయకులకు పులిస్టాప్ పెడుదాం. అభివృద్ధికి వంద శాతం అండగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఉపసర్పంచ్ మేడిద కుమార్, సొసైటి డైరెక్టర్లు వేములపల్లి సునీత, నీలం సాంబయ్య, రైతుబందు తుంగబందం కన్వీనర్ వేజెల్ల కిషన్‌రావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నియోజకవర్గ విద్యార్థి యూత్ బాధ్యులు వడ్నాల వంశీకృష్ణయాదవ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వంశీకృష్ణ యాదవ్‌కి దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామా నంద్, యూత్ నాయకులు చిప్ప నాగ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో కట్టయ్యపల్లెలో మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే వర్ధంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. కట్టయ్యపల్లెకు చెందిన తౌటి కుమారస్వామి, సారంగంగార్ల తండ్రి తాటి చిన్న చేరాలు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అక్కడ చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కులా పెద్దమనిషి, వనపర్తిచేరాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మహాసభను జయప్రదం చేయాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

వచ్చే నెల ఐదో తేదిన హైదరాబాద్‌లో ఉప్పల్‌నందు జరుగనున్న తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాసభలను జయప్రదం చేయాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు బండ్లోజు నరసింహచారి అన్నారు. ఈ మేరకు ఆదివారం చెన్నారావుపేట మండల విశ్వబ్రాహ్మణ కుల పెద్దలకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వపరంగా వారిని ఆదుకోవాలని అన్నారు. అలాగే హైదరాబాద్ నందు జరిగే మహాసభలో విశ్వబ్రాహ్మణులందరు పాల్గొఇ విశ్వబ్రాహ్మణ ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, కోశాధికారి సుధాకర్, సహాయకార్యదర్శి చిట్టిమల్ల సదాశివుడు, విశ్వబ్రాహ్మణ మండల నాయకులు రుద్రమాచారి, గ్రామ అధ్యక్షులు రాసమల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి కాసుల వీరాచాఇ, సభ్యులు రాజేంద్రచారి, వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్త బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సూరపనేని సాయిబాబా

గోవిందరావుపేట ప్రభాతవార్త:

ప్రతి కార్యకర్త బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురపనేని సాయిబాబా అన్నారు. మండలంలోని పసర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో మండల సమన్వాయ సమితి కమిటీ సమావేశం ఏర్పాటుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు సూరపనేని సాయిబాబా, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి తుమ్మల హరిబాబులు హాజరై మాట్లాడుతూ..ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని వారు అన్నారు. మండలం నుండి 6000 మెజార్టీతో బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని, మండల నాయకులరను కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి అభివృద్ధి పథకాన్ని గడప గడపకు వెళ్లి వివరించాలని, ఈ సమావేశంకు హాజరైన బూత్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు గ్రామ నాయకులకు ముఖ్య నాయకులకు బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర సురేందర్ గౌడ్,



భూక్యాదేవా, డాక్టర్ హేమాద్రి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, ఉట్ల మోహన్, సృథ్వీరాజ్ ఉట్ల, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, ఎస్ సమ్మిరెడ్డి, భూక్యా సుమలత, గజ్జి ఎలంధర్, ఎం వెంకన్న, సీనియర్ దామోదర్ రెడ్డి, ఎం యాకోబ్, ఎస్ భద్రయ్య, సూడి సతీష్ రెడ్డి, శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, బూత్ కమిటీ మెంబర్స్ 100 ఓట్ల సభ్యులు యూత్ సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

-నియోజకవర్గం ఇంచార్జి సాంబారి సమ్మారావు

గోవిందరావుపేట ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజక వర్గం ఇంచార్జి సాంబారి సమ్మారావు అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సురపనేని సాయిబాబా ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు నియోజక వర్గం ఇంచార్జి సాంబారి సమ్మారావు, హాజరై మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో అందరూ కలిసి పని చేయాలని సూచించారు. బిఆర్ఎస్ మెనిఫోస్టులో ఉన్న పథకాలను ప్రతి ఇంటింటికి వివరిస్తూ ప్రచారం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ములుగు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని సమ్మారావు, జెడ్పి ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు అన్నారు. అనంతరం చల్వాయి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్ ఉపాధ్యక్షులు కొండా రమేష్ ఆధ్వర్యంలో పోచంపల్లిగూడెంలో డబుల్‌బెడ్ రూమ్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీనివాసరావు, జాలిపర్తి రామారావు, కంచర్ల లక్ష్మినారాయణ, చల్లా ప్రసాద్, బాబర్, కీర్తి రవి, వెంకన్న. ఫక్రుద్దీన్, సంపత్‌రావు, జనగం రాములు, రాజు, కనకయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట

చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్ అన్నారు. మండలంలోని జీడిగడ్డతండా గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొంద్యాలు ఆధ్వర్యం లో ఆదివారం కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి తిరు గుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ తప్పెట రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను గడప గడపకు వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు చెప్పే హామీలను నమ్మి మోసపోతున్నారు. ఎన్నికలు వచ్చిందంటే వారికి ఉచిత పథకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. ప్రభుత్వ



వ్యతిరేక విధానాలకు ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో అందె వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు వట్టె తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ కాసాని రమేష్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బిక్షపతి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, యాకయ్య, రమేష్, వెంకన్న, సారయ్య, తిరుపతి, లచ్చిరాం, శ్రీను, చక్రపాణి, తప్పెట అఖిల తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడిగా మాలోతు వెంకన్న

నెక్కొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

అజ్మీరమంగ్యాతండాకు చెందిన మాలోతు వెంకన్నను నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ పార్టీ ఉపాధనక్షుడిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నియమింప చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన తనను గుర్తించి పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే పెద్దికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు సంఘాని సూరన్న వర్కింగ్ ప్రెసిడెంట్ రాజీరెడ్డి, మాజీ మార్కెట్ సొసైటి చైర్మన్ గట్కూ సోమయ్య, మాజీ ఎంపిపి సారంగపాణి, సొసైటి చైర్మన్ మారం రాము తదితరులు ఉన్నారు.



# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన ప్రజలు పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలం పైడయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, లాండ్యె రమేష్, ముప్పారపు ఎల్లయ్య, వీరారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

# మంగపేట మండలంలో జోరుగా కాంగ్రెస్ పార్టీలోకీ చేరికలు

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



మంగపేట మండలంలో కమలాపురం, మంగపేట గంపోనీగూడెం, బోర్ నర్సాపూర్, మల్లూరు, నర్సింహా సాగర్, రమణక్కపేట, రాజుపేట గ్రామాలలో సుమారు 600 బిఆర్ఎస్, బీజేపీలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సాధారం పార్టీలోకి ఆహ్వానించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాదితుడికి బిఆర్ఎస్ నాయకుల సహకారం

చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవర్తా




మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధితుడికి బిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన ఎడ్ల రమేష్ అనే వ్యక్తి అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకొని రమేష్ ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమ వంతు సహాయంగా రూపాయలు పదివేలు ఆర్థిక సహాయం అదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమార స్వామి, మండల కోఆప్షన్ సభ్యులు ఎంఏ గఫర్, గ్రామ పార్టీ కందకట్ల సాంబయ్య, జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, గట్ల రాంబాబు, గట్ట కృష్ణయ్య, ఎడ్ల మల్లయ్య, సుంకరి సన్ని తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బీభత్సంతో కూలిన పైకప్పు

నల్లబెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

కోతుల బీభత్సవంతో పై కప్పు కూలి త్రుటిలో పెను ప్రమాదం తప్పిన సంఘటన మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ కాలనీలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. బాదితులు నాతి రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఇంటి ముందు రేకులతో కూడి షెడ్డు వేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తరుచూ ఈ రేకుల కింద కాలనీవాసులు గుమి కూది ఆదివారం ఉదయం పొద్దునే పనులకు వెళ్లేందుకు కాలనీ వాసులు అక్కడి నుండి బయటికి వెళ్లిన రెండు నిమిషాలకే కోతులు ఒకేసారిగా గుంపుతో ఈ రేకులపై దునుకడంతో షెడ్డు పూర్తిగా కూలిపోయింది. ఎవరికి ఏ హాని కలగకపోవడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.



# సత్తా చాటుకున్న భరత్‌చందర్‌రెడ్డి

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ తనకు అనుకూలమైన వ్యక్తి డాక్టర్ మురళీనాయక్‌కు సీటు ఇప్పించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పూర్తి విజయం సాధించాడు.తన సత్తా ఏమిటో చాటాడు.ఎందుకంటే మురళీనాయక్‌కు కాకుండా పోటీపడిన ఇద్దరు దిగ్గాజాలు అదిష్టానం వద్ద బలం ఉన్ననేతలు ఐనా వారిని కాదని సీటు సాదించడంలో భరత్ చందర్‌రెడ్డి వ్యూహాత్మకంగానే అడుగులు వేసి సీటును సాదించాడు .ఎందకంటే డాక్టర్ మురళీనాయక్‌కు పార్టీలో కనీసం గ్రామకమిటి సభ్యుడు కూడాకాదు కాని పార్టీ సభ్యత్వం ఉంది.భరత్ చందర్ రెడ్డి అనుచరుడిగా నియోజకవర్గంలో పరిచయాలు ఉన్నాయి. పార్టీ ఏకార్యక్రమాలు చేపట్టినా ముందువరుసలో ఉంటాడు.ఇదే సమయంలో ఈ సీటు కోసం కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్ తన పేరే ప్రకటిస్తారని ప్రచారం చేసుకోవడమే గాక గత కొన్ని నెలలుగా ప్రజలను కలవడం ఇదే సమయంలో జిల్లాకేంద్రంలో ప్రస్తుత భరత్ చందర్‌రెడ్డి గడీలోనే ఉన్న కాంగ్రెస్ కార్యాలయంకు పోటీగా అర్బన్ మండల కార్యాలయం పేరుతో కొత్త కార్యాలయంను వేలాది మందితో ప్రారంబించాడు. సీటు తనదేనని దీమాతోనే చెప్పాడు ప్రజలు కూడా నమ్మారు ఎందుకంటే రెండుసార్లు పార్లమెంటుకు సీటు తెచ్చుకుని ఓడిపోయ్యాడు మానుకోటఅసెంబ్లీకి సీటు తెచ్చుకుని ఓటమిపాలైపాడు కాని పార్టీలోని వారే నాడు బలరాంను కావాలనే ఓడించారనే అరోపణలు వచ్చాయి అందుకు కారణం. తాము కోరిన వ్యక్తికి సీటు ఇవ్వని కారణంగానే సహకరించలేదని దీనికి తోడు ఇచ్చినడబ్బులను కూడా ప్రజలవద్దకు చేర్చలేదని అందుకే ఓటమి చెందాడని నాడు అన్నవిషయం విదితమే.ఇదే సమయంలో అదివాసీ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్యనాయక్‌కు లంబాడి గిరిజల్లోమంచి పట్టుఉంది. మంచి వక్త జాతీయఅంతర్జాతీయ రాజకీయాలపై గట్టి పట్టుఉన్న నేత నేరుగా రాహుల్‌తో సంబందాలు ఉన్నాయి. మానుకోట అభ్యర్థిగా తానే భరిలో ఉంటానని బి ఫాం తనదేనని చెప్పడమే గాక తన కార్యక్రమాలు మానుకోటను కేంద్రంగా చేసుకుని కొన సాగించాడు.కాని ఈ ఇద్దరి అంచనాలను తారు మారు చేసి పార్టీలో ఏ పదవి లేకపోయినా వీరిని ఢీకొట్టి ఈ సీటును మురళీనాయక్ సాదించాడు. డాక్టర్ మురళీనాయక్‌కు సీటు రావడంలో భరత్‌చందర్‌రెడ్డి శ్రమయే పూర్తిగా ఉంది. తనకు ఉన్న పరిచయాలు బాగా తొడ్పడ్డాయి అనే ప్రచారం ఉంది. సీటు అయితే సాదించిన భరత్ చందర్‌రెడ్డి డాక్టర్ మురళీనాయక్‌ను గెలిపించే బాధ్యత కూడా తన భుజస్కందాలపైనే ఉంటుంది.సీటురావడంకోసం అనేక నెలలు కష్టపడ్డ భరత్ చందర్‌రెడ్డి కష్టాని తగ్గ ఫలితం దక్కాలిఅంటే మురళీనాయక్ గెలవాలి కాని ఈనియోజనవర్గంలో అనేక గ్రూపులు ఉన్నవి గడీలోనే కాంగ్రెస్ కార్యాలయం ఉన్నా, గడీలోకి రావడాని ఇష్టంలేని వారు కూడా ఉన్నారు. పార్టీ పెద్దలువచ్చి విలేకరుల సమావేశం పెట్టిన సందర్భంలో తప్ప మరో సమయంలో కన్పించరు. ఈ గ్రూపులను ఒకే తాటిపైకి తీసుకుని రావాల్సి బాధ్యత జిల్లా అధ్యక్షుడిపైననే ఉంది . పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత అదివారం నియోజకవర్గంకు వచ్చిన డాక్టర్ మురళీనాయక్‌కు కాంగ్రెస్ కార్యకర్తలు బారీగా స్వాగతం చెప్పారు.డాక్టర్ మురళీనాయక్ కృషిగా ఉండవచ్చు.కాని జిల్లాలోమాత్రం భరత్‌చందర్‌రెడ్డి కృషి వల్లనే అ ఇద్దరిని కాదని మురళికి దక్కిందనే అబిప్రాయం ప్రజలనుండి వ్యక్తమవుతుంది.

# చల్లా అభివృద్ధి ఐకాన్

**- రూ5500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి**
**- పరకాల రాజకీయ చరిత్రలో ఘనాపాటి**
**- ప్రజల మనస్సుల్లో చిరస్థాయి ముద్ర**

పరకాల- ప్రభాతవార్త:

పరకాల చరిత్రలో ఎవరు చేయని అభివృద్ధి చేసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. శాసనసభ్యునిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో భాగంగా చల్లా ధర్మారెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో సమతుల్యత పాటించి అందరితో శబాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి అర్హులకు అండ అన్న చల్లా ధర్మారెడ్డియేనని పేరు తెచ్చుకున్నారు. గడిచిన ఐదేండ్ల కాలంలో పరకాల నియోజకవర్గంలో దాదాపు రూ.5500 కోట్ల నిధులతో చేసిన అభివృద్ధి పనులు చల్లా మార్కు పదేలా చేశాయి. అదేవిధంగా బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసి తిరుగులేని నాయకుడిగా శ్రేణుల్లో సైతం మంచి గుర్తింపు పొందారు. వచ్చే ఎన్నికల్లో పోటీచేయనున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు సరైన ప్రణాళికలు సిద్ధాంతాలు లేని పార్టీలని ప్రజల్లో ఒక నమ్మకాన్ని కలిగించడంలో గాని భరోసా ఇవ్వడంలో గాని విఫలమయ్యాయని ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయకేతనం ఎగుర వేస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందించిన చేయూత పదిమందికి సహాయం చేసే గుణం ప్రజల్లో ఆయన కలిగించిన నమ్మకం రాజకీయ పార్టీలకతీతంగా కుల మతాలకు అతీతంగా ఆయన అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నికల్లో ఆయన గెలుపు విజయ సోపానాలు కాగలవని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



విద్య, వైద్యం, స్వచ్ఛమైన త్రాగునీరు, పారిశుద్ధ్యం లాంటి మౌళిక సదుపాయాలపై ప్రత్యేకశ్రద్ధ చూపి అంతర్గత సీసీరోడ్లు డ్రైన్లు నిర్మించి ఘనపాటి చల్లా ధర్మారెడ్డి, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వేలాది మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించి అత్యధిక సాయం పొందిన నియోజకవర్గంగా పరకాలను నిలిపారు. శాసన సభ్యునిగా ఎంపికైన తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో చల్లా ధర్మారెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పరకాలకు రెవిన్యూ డివిజన్ నూతనంగా రెండు మండలాలు, వంద పడకల ఆసుపత్రి, నూతన పురపాలక సంఘం భవనం తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు నూతన భవనాలు, మోడల్ మార్కెట్, వైకుంఠ దామాలు నిర్మించారు.

**ప్రజల మనిషి చల్లా....**

పరకాలలో రెండు సార్లు గెలిచిన చల్లా ధర్మారెడ్డికి నియోజకవర్గంలో గట్టిపట్టుంది. సీఎం కేసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లడంలో ఆయన విజయవంతం అయ్యారని చెప్పవచ్చు. అందుకే ఊరూరా ధర్మారెడ్డికి మంచి ఫాలోయింగ్ ఉంది. గులాబీ క్యాడర్‌లోనూ మంచి ఇమేజ్ ఉంది. దీనికి తోడు ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు కూడా ధర్మారెడ్డికి మంచిపేరు తెచ్చిపెట్టాయి. ప్రతి ఒక్కరికి మంచి, చెడ్డ ఆయన చూసుకుంటాడని నియోజకవర్గ జనం చెప్పుకుంటారు. వరుసగా రెండుసార్లు గెలవడం వెనుక కారణం కూడా ఇదేనని వినికిడి.

**ఆ ఘనత చల్లాకే దక్కింది....**

పరకాలలో ఒకప్పుడు కొండా సురేఖ హవా ఉండేది. కానీ ఆ కోటను బద్దలు కొట్టిన ఘనత చల్లా ధర్మారెడ్డిదే. ఇక్కడ రెండుసార్లు గెలవడం అంటే అంతా ఆశామాషీ కాదు. అది చల్లా ధర్మారెడ్డికే సాధ్యమైంది. 2014లో టీడీపీ తరుపున జెండా పాతిన ధర్మారెడ్డి, 2018లో టిఆర్ఎస్ తరుపున విజయడంకా మోగించారు. అది కూడా కొండా సురేఖపైనే గత ఎన్నికల్లోనైతే కొండాపై ఏకపక్ష విజయం సాధించి అందరిని ఆశ్చర్యపరిచారు.

**తగ్గదే లే అంటున్న ఎమ్మెల్యే చల్లా....**

ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పరకాల ఇప్పుడు ధర్మారెడ్డి నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందింది. దీనికి తోడు ప్రజల్లో ధర్మారెడ్డికి మంచిపేరు ఉంది. అందుకే ఈసారి కూడా ధర్మారెడ్డి గెలుపు లాంచనమే అన్న మాట బలంగా వినిపిస్తుంది. ఇటీవల ధర్మారెడ్డి ఓ సర్వే చేయించుకున్నారట. ఆ సర్వేలో ధర్మారెడ్డికి బంపర్ మెజార్టీ ఖాయమని తెలిందట. అయినప్పటికి చల్లా మాత్రం తగ్గేదేలే అంటున్నారు. ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.

## బెల్ట్‌షాపులపై పోలీసుల దాడి

**-అక్రమంగా మద్యం నిల్వచేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు**
**-పసర ఎస్ఐ ఎస్కే మస్తాన్**

గోవిందరావుపేట ప్రభాతవార్త:

అక్రమంగా బెల్ట్ షాపులో మద్యం నిల్వచేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆదివారం పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్కే మస్తాన్ తెలిపారు. మండలంలోని పసర ఎస్సై ఎస్కే మస్తాన్ తన సిబ్బందితో కలిసి ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో గోవింద రావుపేట గ్రామాల్లో బెల్ట్ షాపులలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ తనిఖీలో గ్రామానికి చెందిన



గట్ల నాగేశ్వరరావు అనే వ్యక్తి నుండి రూ.3026ల విలువ గల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింద న్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం నిల్వచేసి విక్రయిస్తూ పట్టుబడటం జరిగిందన్నారు. మద్యం సీజ్ చేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై ఎస్కే మస్తాన్ తెలిపారు.

## సంక్షేమ పథకాలను ఆపాలని కేసులు పెడుతున్న కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి: పెద్ది

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఓట్ల కోసమే ప్రతిపక్షాలు చిల్లర వేషాలు వేస్తున్నాయని సంక్షేమ పథకాలను ఆపాలని కేసులు పెడుతున్న కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట రూరల్ మండలం బానోజీపేట గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలను రాజకీయాలకతీతంగా ప్రజల మౌళిక అవసరాలను తీర్చే విధంగా సమగ్రంగా అభివృద్ధి చేశాడు. ముఖ్యమంత్రి కేసిఆర్ సమకారంతో పల్లెలను, రోడ్లను, రైతు వేదికన, పల్లె దావకానాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు దూరంగా ఉండి ఇప్పుడు ఓట్ల కోసమే తప్పుడు ప్రచారంతో గ్రామాలను రాజకీయంగా చీలుస్తూ అభివద్ధిని అడ్డుకుంటున్నారు. కావున ప్రజలు కేసిఆర్ వైపు నిలబడి అభివృద్ధిని కోరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట రూరల్ మండల, అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ ఎంపిపి జడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు,పాల్గొన్నారు.

## రెడ్డిపెద్ద రంగారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఖానాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఖానాపురం గ్రామ శివారులో రెడ్డి నరసింహారెడ్డి- సుజాత దంపతులు నిర్మించిన నూతన రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్ సుడిగాలి పర్యటన

కురవి, అక్టోబర్29, ప్రభాతవార్త

డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ ఆదివారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి ప్రముఖులను కలిసి మద్దతు కోరారు. ముందుగా డాక్టర్ మాధవరావును కలిసి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలన్నారు. ఆ తర్వాత నల్లు చైతన్యరెడ్డి, నూతక్కి ప్రసాద్‌రావు, వల్లా రాంచంద్రారెడ్డి, గోపాల్‌సేటు, తిర్లాపురం వాస్తవ్యులు బండారు వెంకటరమణ, ప్రముఖ వైద్యులు బానోత్ నెహ్రూరాథోడ్, డాక్టర్ అశోక్‌భారతి లను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలోని ఇతర పార్టీలన్ని ఖాళీ అవుతాయని జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టి డోర్నకల్‌లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, పర్నాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, బాదావత్ రాజునాయక్, రవిష్ తదితరులు ఉన్నారు.



# తూర్పులో ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**నరేందర్ గెలుపు ఖాయమంటున్న తూర్పు ప్రజలు**
**40 ఏండ్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక**
**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా బిజెపి, కాంగ్రెస్‌ల నుంచి అనేక మంది సీనియర్ నాయకులు, యువత పెద్దఎత్తున ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌పై ఎంతో నమ్మకంతో పాటు నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడం పట్ల ఆకర్షితు లవుతున్నారు. కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఎంతోమంది పేద, మధ్య తరగతి ప్రజలు ముగ్ధులై నేడు బిఆర్ ఎస్‌లో చేరుతున్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పలువురు ముఖ్యనాయకులతో పాటు 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అఖిల భారత యాదవ సంఘం



అధ్యక్షులు ప్రతాప్ యాదవ్, ధర్ముల కుమార్, కృష్ణమూర్తి శ్రీను, సునీల్, సది, షరీఫ్‌తో పాటు సుమారు 40 మంది ఎల్లం బజార్ శ్రీ రేణుక గుడి సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ఈ నియోజక వర్గాన్ని విస్మరించి అభివృద్ధి చేయకుండా వదిలేశారని, తమ సొంత లాభం కోసం మాత్రమే పాటు పడ్డారే తప్ప ప్రజల బాగోగులు కోసం ఏ రోజు కృషి చేయలేద న్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఈ నియోజక వర్గానికి ఎన్నో అభివృద్ధి పనులు తీసుకొచ్చి యుద్ధ ప్రాతిపదిక పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఒకవైపు విద్య, మరోవైపు వైద్యంతో పాటు యువతకు ఉపాధి కల్పించే దిశగా తాము అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి వరంగల్ తూర్పున గులాబీ జెండా ఎగుర వేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు అల్తాఫ్, జెడ్ఆర్‌సి మెంబర్ చింతాకుల సునీల్, గోరంట్ల



రాజు, మాశుఖ్ అక్రమ్, మస్తాన్, గుమ్మడి శ్యాం, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీని బలపరుస్తూ పార్టీలోకి భారీ చేరికలు

**బిఆర్ఎస్ లీడర్ల చేరికతో కాంగ్రెస్‌లో జోష్**
**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొండా**
**బిఆర్ఎస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు**
**మాజీ మంత్రి శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పడమరకోట, తూర్పు కోట, మధ్యకోటకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొండా దంపతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదివారం గడగడపకు ప్రచారం చేసిన అనంతరం తూర్పు కోటలో ఏర్పాటుచేసిన సమావేశంలో గజ్జల శ్యామ్ టిఆర్ఎస్ సీనియర్ లీడర్, సాగర్ల శీను తెలంగాణ ఉద్యమ కారుడు, భైరబోయిన రవి యాదవ్ టిఆర్ఎస్ డివిజన్ మాజీ ప్రెసిడెంట్, గోశాల సారంగపాణి టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, వనుకంటి నర్సింగం తెలంగాణ ఉద్యమకారుడు, శివ వేల్పుల, బిజెపి నాయకులు, గోశాల కుమారస్వామి ప్రముఖ వ్యాపారవేత్త టిఆర్ఎస్ పార్టీ, పరకాల రవీందర్ టిడిపి నాయకులు, భైరబోయిన చంద్రమౌళి యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, నర్మెట్ట లింగమూర్తి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పులిచెర్ల ఎల్లయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు, సాగర్ల సారంగపాణి ప్రముఖ వ్యాపార వేత్త, బద్దూరి సరోజన మహిళా సంఘం ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా కొండా సురేఖ మురళీధర్ రావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా దంపతులు మాట్లాడుతూ వివిధ కారణాలతో కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లిన నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు సొంతగూటికి తిరిగి రావాలని పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలేక రౌడీయిజం గూండాగిరి తో దాడులు చేస్తూన్న మీరు ఓటు



అడిగే నైతిక హక్కు లేదన్నారు. బిఆర్ఎస్, అసమర్ధ పాలన వల్లే నిరుద్యోగం పెరిగింది, డ్రైనేజీ వ్యవస్థ శూన్యం, డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బందు, బిసి బందు వంటి అనేక పథకాలను కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకు, అనుచరులకు మాత్రమే కేటాయించారు. అలాగే ఎల్లవేళలా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని కార్యకర్తలే మా కుటుంబ సభ్యులని వరంగల్ తూర్పు నియోజకవర్గమే మా కుటుంబం అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, కాంటెస్ట్ కార్పోరేటర్లు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు, కొండ అభిమానులు,పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి..

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండలం కౌకొండ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటి ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటినీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి మండల సమన్వయ సమితి హాజరయ్యారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని ముచ్చటగా మూడో సారి భారీ మెజారిటితో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారీ మెజారిటీ కోసం ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఓటరుకు వివరించాలన్నారు. అనంతరం బూత్ కన్వీనర్, కో కన్వీనర్, మెంబర్స్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటి సభ్యులు బొల్లె బిక్షపతి, కొడెపాక కర్ణాకర్, మచ్చ రవిందర్, చందా కుమారస్వామి, నందికొండ జయపాల్‌రెడ్డి, సూదాటి వెంకటేశ్వర్లు, తిప్పర్తి సాంబశివరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శోభన్‌బాబు, మండల యూత్ అద్యక్షుడు బొల్లారం అనిల్‌కుమార్, మండల బీఆర్ఎస్వీ అద్యక్షుడు దుర్శెట్టి వెంకటేష్, నాయులు గుడికందుల శివ సుమంత్ ప్రజాప్రతినిదులు, గ్రామ కమిటిల అద్యక్ష కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం సమావేశం, అధికారుల సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమైనందున రద్దు చేస్తున్నట్టు ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదు ఇచ్చేందుకు జిడబ్ల్యు ఎంసి కార్యా లయానికి రాకూడదని ఆయన కోరారు.

# నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ప్రజలకు చేసిందేమి లేదు

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని**

*ప్రభాతవార్త- సుబేదారి:*

నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ప్రజలకు చేసిందేమి లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాజీపేట చౌరస్తా నుండి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అశేష జన వాహినితో ర్యాలీ కొనసాగింది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రజలు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమి లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. మంజూరి అయిన నిధులు వినియోగించుకోలేని అసమర్థ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు అన్నారు. 2018 నుంచి కొత్త రేషన్ కార్డులను, ఆసరా పించన్లను బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరి చేయలేదన్నారు. సంవత్సరానికి వంద చొప్పున 57 ఏండ్లు దాటిన వారికి కొత్త పెన్షన్లు ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఎస్సీ,



బీసీ, మైనార్టీ వర్గాలకు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. నిరుద్యోగులకు ప్రతి నెల రూ.3016 నిరుద్యోగ భృతి చెల్లిస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామి ఇంత వరకు నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదిన్నర ఏండ్లు గడుస్తున్నా ఏ ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుపేద ప్రజలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకున్నామన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని అందిన కాడికి దోచుకుంటుందన్నారు.



రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఆర్భాటాలు, అబద్దాలు, మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కాజీపేట బస్టాండ్, జూనియర్ కాలేజి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందన్నారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కాడన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం ఒక కేసిఆర్ కుటుంబానికే. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కుటుంబమే అన్నారు. ఎల్లప్పుడు ప్రజల్లో తిరుగుతూ ప్రజల సమస్యలపై పోరాడి వారి కష్టం ఎమిటో నాకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల పార్టీ సుస్థిర పాలనను అందించేది కాంగ్రెస్ పార్టీ అందుకే ఈసారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఎంపి ఆనంద్, టిపిసిసి ఓబీసీ డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ పులి రాజు, నేషనల్ ఎస్‌సి డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ పులి అనిల్‌కుమార్, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు కూర వెంకట్, మైనార్టీ సెల్ చైర్మన్ మీర్జా అజిజుల్లా బేగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్‌సి డిపార్టుమెంట్ చైర్మన్ డా.పిరామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సాగు,తాగునీరు అందించిన బీఆర్ఎస్‌ను ఆదరించండి

### - బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



*బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

రైతాంగానికి తాగు, సాగునీరు అందించి ప్రజా సంక్షేమంకోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని ఆదరించి గెలిపించాలని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. అనునిత్యం ప్రజాసంక్షేమంకోసం పనిచేస్తున్న టువంటి బీఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బచ్చన్నపేట మండలంలోని ఇటుకాలపల్లి, రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామ గ్రామాన ఆడపడుచులు బతుకమ్మలతో బోనాలతో కోలాటాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు పల్లా దృష్టికి తీసుకరాగా ప్రజలనుద్దేశించి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకపోయిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 2014లో సాగు,తాగునీరు లేక ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారని, కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సాగునీరు, తాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. అదేవిధంగా ఇటీవల రాలిపోయిన వడ్ల నష్టపరిహారాన్ని త్వరలో ఇప్పిస్తానని, ఇండ్లులేని నిరుపేదలకు గృహలక్ష్మీ పేరుతో మూడులక్షలు మంజూరు చేయిస్తానని, వికలాంగులకు, వృద్ధాప్య పెన్షన్లు ప్రభుత్వం ఏర్పడగానే ఇస్తామన్నారు. 18నుంచి 57సంవత్సరాలలోపు ఉన్న ప్రతీ మహిళకు సౌభాగ్యలక్ష్మీ పేరుతో రూ.3వేలు పెన్షన్ ఇస్తామని, రైతుబీమా తరహాలో కౌలురైతుకు కూడా రైతుబీమా ఐదులక్షలు చెల్లిస్తామన్నారు. వచ్చేనెల నుంచి అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం అందిస్తామన్నారు. కానీ సిగ్గులేకుండా కాంగ్రెస్ మూడు గంటల వ్యవసాయానికి కరెంటు చాలు అంటున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటలు కరెంటు ఇచ్చి అన్నదాతను ఆదుకుంటుందన్నారు. తమ కారు గుర్తుకు ఓటువేసి అధికమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, బీఆర్ఎస్ నాయకులు కొండి వెంకటరెడ్డి, ఆయా గ్రామల సర్పంచ్‌లు నాగిరెడ్డి రజిత వెంకటరెడ్డి, సుంకరి లక్ష్మీ కనకయ్య, వేముల వెంకటేశ్, కుందెన మల్లేశం, పంజాల తార శ్రీధర్, కీసర లక్ష్మీ, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, నాగరాజు, ఇంద్రారెడ్డి, సిద్దారెడ్డి, శివకుమార్, అంజయ్య, రామచంద్రం, జనార్ధన్, నరసింహులు, రమేష్, రాధ, అజీమ్, వెంకటేశ్వరరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### - పాల్గొన్న నెల్లుట్ల గ్రామ యువత

*జనగామ, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జనగామ రూరల్‌సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, లింగాలఘణపురం ఎస్ఐ భోగ ప్రవీణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన యువత పదిమంది హాజరై రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసినయువకులకు పోలీసుశాఖ వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్, దామెర ప్రభాకర్, బెల్లంకొండ ప్రణయ్, దామెర నాగరాజు, ఒరుగంటి రాజు, ధీరజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకే మా పూర్తి మద్దతు

*దేవరుప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



దేవరుప్పుల గ్రమానికిచెందిన కుమ్మరిసంఘం నాయకులు ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా కుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నియోజకవర్గంలో చేతివృత్తి వారికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్ పార్టీకి మా పూర్తి మద్దతు ఇస్తామని పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లికి అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. దేవరుప్పుల కుమ్మరి సంఘం నాయకులు లింగాల మల్లయ్య, లింగాల అంజయ్య, లింగాల వీరమల్లయ్య, లింగాల గౌరయ్య, లింగాల సత్తయ్య, లింగాల సోమయ్య, ఐలయ్య, నర్సయ్య, కృష్ణ, బాలరాజు, మధు, భాస్కర్, మహేందర్, ఉమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల ఆటోయూనియన్ అధ్యక్షులుగా పసుల రవి

*దేవరుప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల కేంద్రంలోని యువచైతన్య ఆటో యూనియన్ సభ్యులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకుని ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులుగా మండలకేంద్రానికి చెందిన పసుల రవి, ఉపాధ్యక్షులుగా జాటోతు నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా చింత యాదగిరి, కోశాధికారిగా బొందుగుల యాకస్వామి, గౌరవ అధ్యక్షులుగా ఉల్లి చంద్రసేనా చారి, సభ్యులు చల్మారెడ్డి, మల్లారెడ్డి, రమేష్, శ్రీనివాస్, యాకయ్య, భిక్షపతి, పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిగూడెంలో ఎన్నికల బూత్‌స్థాయి కమిటీ ఎన్నిక

*దేవరుప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని కామారెడ్డిగూడెంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా పార్టీ బలోపేతానికి సంస్థాగతంగా పార్టీ పటిష్టతకు, ఎన్నికల్లో బూత్‌ల వారీదే పైచేయి సాధనకు పోలింగ్ బూత్ కమిటీలే కీలకమని బూత్ కమిటీ నిర్వాహణను బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, బీఆర్ఎస్ మాజీ మండలపార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, జిల్లా నాయకులు పల్ల సుందర్‌రామ్‌రెడ్డి పర్యవేక్షణలో బూత్‌స్థాయి కమిటీలను పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, గ్రామసర్పంచ్ బిళ్ల అంజమ్మ, యాదవరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ జాకిర్ హుస్సేన్, ఉపసర్పంచ్ కృష్ణ, రవి, సత్తయ్య, సీనియర్ నాయకులు పరశురాములు, మొలుగూరి రమేష్, యువజన నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బైరినిరంజన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, సంతోష్‌కుమార్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



బీఆర్ఎస్‌వి వ్యవస్థాపక మెంబర్, కేయూ ఉద్యమ అధ్యా పకులు, సినీ సామాజిక రచయిత డాక్టర్ బైరి నిరంజన్ జన్మదినం సందర్భంగా మంత్రి కేటీఆర్ ఫోన్ ద్వారా ఎంపీ జోగినిపల్లి సంతోష కుమార్ ట్విట్టర్‌లో శుభాకాంక్షలు తెలియచేశారు. వారు ఈసందర్భంగా సంతోష్‌కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్ స్వీకరించి మొక్కలు నాటారు. ఈసందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ మానవాళి ప్రశాంతమైన జీవితాన్ని కోరుకునే చెట్టును బతికించాలని సమాజానికి విజ్ఞప్తి చేశారు.

## మల్లికార్జున ఖర్గే, డికె శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇందిర

*చిల్పూర్, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్, తెలంగాణరాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేలను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఇందిర స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ తనకు కేటయించినందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగిందని తెలిపారు.

## ఆరు గ్యారంటీల హామీతో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

*చిల్పూర్, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

మండలంలో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపుకోసం బీసీసెల్ మండల అధ్యక్షులు కొందకొలు బాలరాజు ఆధ్వర్యంలో మినీ మేడారం లింగంపల్లి సమ్మక్క సారక్క వద పూజలుచేసి అమ్మవారికి మొక్కులు అప్పగించారు. ఈసందర్భంగా ఇందిర అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని గడపగడపకు ప్రచారం ప్రారంభించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కంకటి నరేందర్, యూత్ అధ్యక్షులు ఊరడిరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి గొడుగు కర్ణాకర్, అధ్యక్షురాలు గాజుల రజని, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనం విజయవంతంపట్ల కృతజ్ఞతలు

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి**

*చిల్పూర్, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సమావేశం విజయవంతంపట్ల నియోజకవర్గ ప్రజలకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం సభకు వచ్చిన ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. బీఆర్ఎస్‌పార్టీరైతులకు 24గంట కరెంటుతోపాటు రైతులకు రైతుబంధు, రైతుబీమా సదుపాయాలు అందిస్తుందన్నారు. కానీ కాంగ్రెస్‌పార్ట కర్ణాటకలో మూడుగంటల కరెంటు చాలు అని వివరిస్తుండగా కర్ణాటక రైతులు ఈరోజు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్ళ పాలనలో వందకోట్లు ఖర్చుపెట్టి



రైతులకు 24గంటల కరంటు సబ్సిడీ ద్వారా రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ మోసపూరిత మాటలు, టికెట్లకోసం తన్నుకోవడం తప్ప ఇంకా వారికి ఏం పనిలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఉన్న పదవులు కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో కానీ హిమాచల్ ప్రదేశ్‌లోకానీ, రాజస్థాన్‌లో కానీ ఉన్నాయా అని కడియం ప్రశ్నించారు. నియోజకవర్గం ప్రజలు మోసపోకుండా బీఆర్ఎస్ పార్టీని నమ్మకంతో ఓటువేసి కారు గుర్తును గెలిపించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యేగా గెలిచాక ఐదుసంవత్సరాల కాలంలో అన్నిరకాల అభివృద్ధి పనులు చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లారైస్‌మిల్ అధ్యక్షులు బెల్దె వెంకన్న, మాచర్ల గణేష్, నరేందర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు అక్కపల్లి బాలరాజు, పోగుల సారంగపాణి, సర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షులు మామిడాల లింగారెడ్డి పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఝాన్సీ యశస్వినిరెడ్డి

*దేవరుప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఝాన్సీ యశస్వినిరెడ్డి ఆదివారం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం ఝాన్సీ యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ తనకు కేటాయించినందుకు అభినందనలు తెలిపినట్లు, అదేవిధగా పార్టీకోసం పాలకుర్తి ప్రజలకోసం ఎల్లవేళలా కృషిచేస్తానని తెలియచేయడం జరిగిందన్నారు.

## పార్టీ ఆదేశానుసారం పార్టీకోసం ఎల్లవేళలా కృషిచేస్తాం

*దేవరుప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నారై కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత మూడునెలలుగా పాలకుర్తి నియోజకవర్గాన్ని కాపాడుకుంటున్నానని, పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఝాన్సీ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, నేను టికెట్‌కోసం ఆశించామని, చివరికి ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం లేనందున ఆమెకోడలు యశస్వినికి టికెట్ ఇచ్చారని, అందులో భాగంగా యశస్విని గెలుపుకోసం కృషిచేయాలని రేవంత్‌రెడ్డి సూచించిన విధంగా వారి ఆజ్ఞను శిరసావహించి కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం పోరాడుతామన్నారు. జిల్లా సీనియర్ నాయకులు అల్లం ప్రదీప్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కాసాని ఎర్రయ్య, రవీందర్, మహేందర్‌రెడ్డి, రవినాయక్, రాహుల్ నాయక్, మహ్మద్ సలీం, సోమన్న, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకై మార్షల్ ఆర్ట్స్ అత్యవసరం

*జనగామ, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

ఆత్మరక్షణకై ప్రతీ ఒక్కరు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమని, ముఖ్యంగా అమ్మాయిలకు అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. జిల్లాకేంద్రంలోని నందనగార్డెన్స్‌లో తెలంగాణ సమురాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జిల్లా సమురాయ్ అధ్యక్షులు విక్రమ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఈవో కె.రాము హాజరై మాట్లాడుతూ శారీరక దృఢత్వంతోపాటు మానసికంగా బలంగా ఉండడానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతాయని, ముఖ్యంగా అమ్మాయిలకు శిక్షణ తప్పనిసరి అనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తదైన సమురాయ్ శిక్షణ రాష్ట్రంలో మొదటిసారి జనగామ జిల్లాలో ప్రారంభం కావడం, ఇంతమంది శిక్షణ పొందడం అభినందనీయమని, మంచి క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తయారు కావడానికి ఇలాంటి శిక్షణలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు జనగామ, బచ్చన్నపేట, నర్మెట,ఎర్రగెల్లపహాడ్ నుంచి వచ్చిన విద్యార్థులతోపాటు నల్గొండ, సూర్యాపేట నుంచి విద్యార్థులు రావడం విశేషమని సమురాయ్ రాష్ట్ర అధ్యక్షులు భీమా ఉదయ్ అన్నారు. మొత్తం 150మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్స్ చంద్రశేఖర్, రవి, పాయం సురేష్, సందేశ్, రవి, సయ్యద్, ఆసిర్‌పఠాన్, అన్సారిక్‌పర్వాన్, రియాజుద్దీన్, వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, వేణుమాధవరావు, చంద్రశేఖర్‌రావు, కృష్ణ, వెంకటేశ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి గీతకార్మికుడి ఆత్మహత్య

*రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ గీతకార్మికుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కోమల్ల గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికిచెందిన బండిస్వామి(41) గీతవృత్తితోపాటు దినసరి కూలీపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో పిల్లలు పెద్దవారు కావడంతో కుటుంబ పోషణ భారంగా మారి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో తరుచుగా మద్యం సేవించి ఇంటికి వెళ్లడంతో కుటుంబ సభ్యులతో చిన్నపాటి గొడవలు జరిగేవని, మనస్థాపం చెందిన స్వామి శనివారం ఉదయం ఇంటినుంచి గ్రామసమీపంలోని నిర్జీవ ప్రదేశంలో పురుగులమందు తాగి అపస్మారక స్థితికి చేరుకోగా స్థానికులు గమనించి చికిత్సనిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య రాధిక, కుమారుడు సన్నీ, కుమార్తె చందన ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విలువలతో కూడిన ఆదర్శ మానవతావాది కొలిపాక బాలయ్య

**-తెలంగాణ సాహిత్య అకాడమి తొలిచైర్మన్ నందిని సిధారెడ్డి**

*జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

విలువలతో కూడిన ఆదర్శ మానవతావాది కొలిపాక బాలయ్య అని తెలంగాణ సాహిత్య అకాడమి తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. కవులు, కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా సమన్వయంలో ఆదివారం స్థానిక ఓంసాయి గార్డెన్స్‌లో కవి రచయిత, విశ్రాంత ఆదర్శ ఉపాధ్యాయుడు కొలిపాక బాలయ్య 85వ జన్మదిన వేడుకలు వారు రచించిన నా జీవనప్రస్థానం, భావ విపంచిక పుస్తకావిష్కరణ,డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రెండుపుస్తకాలను డాక్టర్‌నందిని సిద్దారెడ్డి ఆవిష్కరించారు. నా జీవన ప్రస్థానం పుస్తక సమీక్ష పెట్లోజు సోమేశ్వరాచారి, భావ విపంచిక పుస్తక సమీక్ష పానుగంటి రామ్మూర్తిచేశారు. ఈసందర్భంగా డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ విలువలతో బతికిన బాలయ్య లాంటి వాళ్ల ఆదర్శాలకు మనం కట్టుబడి ఉండాలన్నారు. కవిత్వం అందరిని కలుపుతుందని, రాజకీయం అందరిని విడదీస్తుందన్నారు. మనిషి మానవతా వాదిగా ఉండాలి అలాంటి మానవతా వాది బాలయ్య అని సాహిత్యకారులు ప్రతిదానిని ఒక హిత సభగా మార్చుకోవాలని కోరారు. కొలిపాక బాలయ్య 85వ జన్మదినం సందర్భంగా 85మందికి వివిధ రంగాల్లో విశిష్ఠ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమంలో ఓయూ రిటైర్డు ప్రొఫెసర్ బలరాంనాయక్, ఓయూ రిటైర్డు ప్రొఫెసర్ కె.రామకృష్ణ, జి.నరసింహారావు, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, డాక్టర్‌పెదిన వెంకటయ్య, నల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, నడికట్టు మహేందర్‌రెడ్డి, జి.కృష్ణ, అయిలా సోమనరసింహాచారి, కోడం కుమారస్వామి, లగిశెట్టి ప్రభాకర్, మహంకాళి రాజేశ్వర్, విజయ్‌కుమార్ బజాజ్, పొట్టబత్తిని భాస్కర్ పాల్గొన్నారు.

## ఇల్లందు టికెట్ బెల్లయ్యనాయక్‌కు ఇవ్వాలి

*జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఆదివారం వైస్‌చైర్మన్, ఆదివాసి తెలంగాణ గుణచైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌కు ఇల్లందరు అసెంబ్లీ సీటు కేటాయించాలని జనగామ జిల్లా లంబాడ హక్కులపోరాట సమితి నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించిన లంబాడ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ముఖ్య కార్యర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నునావత్ సుమాన్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఆదివారం వైస్‌చైర్మన్, ఆదివాసి తెలంగాణ గుణచైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌కు ఇల్లందరు అసెంబ్లీ సీటు కేటాయించకుంటే తెలంగాణ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తండాలలోకి రానివ్వమన్నారు. ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా గిరిజనుల శాతం జనాభా నలభై లక్షల మంది ఉంటారని, డెబ్భైనుంచి ఎనభై సీట్లలో గెలుపు ఓటములలో ప్రభావం గిరిజనులకు ఉంటుందని, గిరిజనులకు ఇల్లందు టికెట్‌ను బెల్లయ్యనాయక్‌కు కేటాయించాల్సిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో లంబాల పోరాట సమితి కార్యకర్తలు లావుడియా అగ్రము, రాజు, జగన్, గనేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

*చర్ల ప్రభాతవార్త:*

గరగ సత్తెమ్మ వర్ధంతి సందర్భంగా మీ కోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం 102వ వారం కార్యక్రమానికి వారి మనవరాలు మనవడు పి.జానకిరాం, మల్లీశ్వరి దంపతులు పంపిణీ రూ.5వేలు వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30కు చర్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చయడం ఎంతో పుణ్యకార్యమని, వారి ఆకలి తీర్చడమనే సాంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. జవ్వాది మురళీ కృష్ణ, మర్ల ప్రసాద్, దొడ్డి సూరిబాబు, దొడ్డి రమణారావు, కొమరవరపు రవి, గొమ్ముగూడెం చారి, కొమారి శ్రీను, భద్రం, వరికల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్29, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని వేశాలపల్లి వార్డుకు సంబందించిన 50 మంది బీజేపీ నాయకులు ఆదివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో బీజేపికి చెందిన అజ్మీర రఘు, బోయిని అనిల్, మోతే రమేష్, కొడారి రాజ్‌కుమార్, గుగులోత్ వినోద్, బానోత్ రమేష్ ఆద్వర్యంలో 50 మంది చేరటం జరిగింది. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిపించుటకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.

# ఉపరితల గనులను పరిశీలించిన డైరెక్టర్

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్29, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గనులను సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్ ఆదివారం యాక్టింగ్ జీఎం బండి వెంకటయ్యతో కలసి పరిశీలన చేశారు. గనుల వ్యూ పాయింట్ నుండి గనుల పనితీరును పరిశీలన చేసిన డైరెక్టర్ అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రణాళికబద్దంగా ఉపరితల గనులలో ఉత్పత్తిని పెంచుటకు అధికారులు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని తప్పకుండా పాటించాలని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజంట్ ఎన్‌విరావు, వెంకట్రామిరెడ్డి తదితర అధికారులు పాల్గోన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్29, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్ధి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, 26వ వార్డు కౌన్సిలర్ పానుగంటి హారిక శ్రీనివాస్ ఆద్వర్యంలో కార్మిక వాడలలో ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్ధిని గెలిపించాలని కోరారు. 29వ వార్డులో మాజీ జడ్పీటీసీ లట్ట రాజబాబు ఆద్వర్యంలో నాయకులు అల్లూరి కుమార్, బెల్లం ప్రసాద్, గసికంటి కుమారస్వామి ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు.



# ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొందపెడదాం: ఉద్యమకారులు

**- నవంబర్ 1న ఖమ్మంలో**

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సు

*పాల్వంచ, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



వచ్చేనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొందపెడదామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) జిల్లా కన్వీనర్ మంజూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమనాయకులు గోపగాని శంకర్‌రావు, మల్లెల రామనాథంలు అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నవంబర్1న ఖమ్మం ట్యాంక్‌బంక్ రోడ్‌లోని బయాసిస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 60 సంవత్సరాల పాటుగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న విధంగా పాలన సాగడం లేదని, తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం కోల్పోయి ప్రాణత్యాగాలు చేసినటువంటి అమరవీరుల కుటుంబాలను, ఉద్యమమే జీవితంగా భావించి కుటుంబాలను వ్యాపారాలను వదులుకొని తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పనిచేసినటువంటి ఉద్యమకారులను కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విస్మరించి కనీస గౌరవాన్ని ఇవ్వకుండా ఉద్యమకారులకు అన్యాయం చేస్తూ వారి జీవితాలను నిర్వీర్యం చేసిందని, రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేస్తూ రాజకీయంగా వారిని అందలమెక్కించి ఉద్యమకారులను వారి సంక్షేమాన్ని పట్టించుకోకుండా ఆత్మగౌరవాలను దెబ్బతీసే విధంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీలు ప్రవర్తించాయని అన్నారు. టీఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు నేడు రోడ్డున పడి కనీసం జీవనాధారం లేక ఎన్నో అవస్థలు పడుతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి బీఆర్ఎస్ పార్టీ దృష్టికి అనేక మార్లు తీసుకెళ్లినా కనీసం ఉద్యమకారుల సంక్షేమం గురించి ఆలోచించకుండా మేనిఫెస్టోని ప్రకటించిందని, ఉద్యమకారుల ఆవేదనను అర్ధం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు గౌరవాన్ని ఇస్తామని250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలలో ప్రకటించడం జరిగిందని, ఉద్యమకారులు ఉద్యమకారులను పెద్దపీట వేసినటువంటి పార్టీలకు మద్దతు తెలపాలని, అందులో భాగంగానే ఖమ్మంలో నవంబర్ 1వ తేదీన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద సత్యనారాయణ, బుడగం నాగేశ్వరరావు, బొల్లం భాస్కర్, ముస్తఫా, ఎండీ మౌలానా, ఇజ్జగాని రవిగౌడ్, తాళ్లూరి సత్యనారాయణ, కేసుపాక ముత్తయ్య, మురళీకృష్ణ, హుస్సేన్, సురేష్ నాయక్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో వైద్యశిబిరం

*ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని రాచన్నగూడెం గిరిజన గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, వైద్యసదుపాయం అందుబాటులో లేని గిరిజన గ్రామాల్లో క్లబ్ ఉచిత వైద్యశిబిరాలు, డయాబెటిక్ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 78 మందికి శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యులు సత్యనారాయణరాజు మందులు అందించారు. క్లబ్ సభ్యులు రంజిత్, జగన్, సర్పంచ్ గణపతి, శరత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయం నుంచి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విజయం సాధించాలని అమ్మవారిని వేడుకున్నారు. పాల్వంచ పట్టణంలోని బసవతారక కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతీ ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కరపత్రాలను పంచుతూ బీజేపీ పార్టీని బలపర్చాలని వేడుకున్నారు. కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానుపూరి ప్రభాకర్, రాపాక రమేష్, భీమాల్ కుమార్ జైన్, వల్లపు మురళీ యాదవ్, తాటికొండ కల్యాణ్, తోకల నర్సుదాస్, కృష్ణ, సురేష్‌లు పాల్గొన్నారు.

# మార్పు దిశగా అడుగులు వేయాలి

**- నిర్ణయాత్మక శక్తిగా యువ ఓటర్లు**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్**

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



మూస ధోరణిలో ఓట్లు వేయకుండా కొత్తగూడెం అభివృద్ధి కోసం మార్పు దిశగా ఓటర్లు అడుగులు వేయాలని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన కొత్తగూడెం – మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన పాల్వంచ మండలంలోని కొత్త సూరారం, పాత సూరారం, రెడ్డిగూడెం, పాండురంగాపురం, తవిశలగూడెం గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో సామిల్లు వద్ద చెట్లు దుంగలను కట్ చేస్తూ మేషన్ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న చిన్నా, పెద్ద వారితో మాట్లాడారు. సూరారం, పాండురంగాపురం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడిందని, బీఎస్పీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, కోలా మల్లికా, యర్రంశెట్టి రాజేశ్వరి, ముంతాజ్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జన ప్రభంజనం





**-ఉప్పెనలా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు**
**-కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మురళికు అడుగడుగున జన నీరాజనం**
**-కనుచూపుమేరకు జన సమూహం**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ప్రజలంతా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై ఉత్కంఠత వీడి ప్రజలు, నాయకులు అనుకున్న విధంగానే ఈ ప్రాంత వాసి ప్రముఖ వైద్యులు, 42సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ కుటుంబ వ్యక్తి డాక్టర్ మురళీనాయక్‌కు సీటు కేటాయించడంపై నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సీటు కేటాయించిన తర్వాత హైద్రాబాద్ నుంచి తొలిసారిగా నియోజకవర్గానికి రావడంతో ఐదు మండలాల ప్రజలు ఘనస్వాగత ఏర్పాట్లు చేసి డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలు, భాణా సంచా మోతలతో అడుగడుగునా నిరాజనాలు పలికారు. తొలుత నెల్లికుదురు మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన సారథ్యంలో సహచరిణి భూక్య ఉమామురళీనాయక్ వెంట నడువగా మండల నాయకులకు, గ్రామపార్టీ అధ్యక్షులకు పేరుపేరునా పలుకరిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇనుగుర్తి, కేసముద్రం, గూడూరు మీదుగా మహబూబాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకున్నారు. ముందుగా జమాండ్లపల్లి బ్రిడ్జి వద్ద భారీ స్వాగత ఏర్పాట్లు చేసి పట్టణ పురవీదుల్లో అభివాదంతో కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కదంతొక్కారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా టికెట్‌కు సహకరించిన జిల్లా పార్టీ శ్రేణులకు, రాష్ట్రపార్టీ నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికలు ధన, అధికార బలానికి, పేదల సంక్షేమాన్ని కొరుకునే కాంగ్రెస్ పార్టీకి జరుగుతున్న ఎన్నికలని ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ వైపే ఉన్నారని తన స్వాగత ఏర్పాట్ల ద్వారానే తెలుస్తున్నాయని అన్నారు. ఈ నెల 27న సాయంత్రం నాకు టికెట్ కేటాయించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారన్నారు. టికెట్ కోసం జిల్లాలో కొంతమంది నాయకులు ఎవరి ప్రయత్నాలు వారు చేశారని కాని అధిష్టానం సర్వేలు నిర్వహించి వాటి ఆదారంగానే తనకు టికెట్ కేటాయించారన్నారు. అయితే నియోజకవర్గ ప్రజలు సర్వేలకు ఏ విధంగా అయితే చెప్పారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం ఆహర్నిశలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. మనకు సమయం తక్కువ ఉన్నందున పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో చైతన్యం తీసుకరావాలన్నారు. పార్టీ టికెట్ రానివారు బాధపడొద్దని త్వరలోనే వారిని కలుసుకుంటానని అన్నారు. మేమందరం ఒక చెట్టు కొమ్మలమని మాకు తారతమ్యాలు ఏవి లేవని ఎవరు కూడా ఎటువంటి విబేదాలు సృష్టించవద్దని మేమందరం కలిసే పనిచేస్తామన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక అందరిని సమానంగా చూస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. అయితే బిఆర్ఎస్ పార్టీ మంత్రం పార్టీ కండువా కప్పుకున్న వారికే సంక్షేమ పథకాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి విజ్ఞతతో రాక్షస పాలనకు విముక్తి కొరుకోవాలని ఉద్బోదించారు. డిసెంబర్ 3న కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ఆరు గ్యారెంటీలు అమలు కావడం తథ్యం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చుక్కల ఉదయ్‌చందర్, వెన్నం లక్ష్మారెడ్డి, పొతురాజు, ఖలీల్, చెలమల నారాయణ, బెల్లంకొండ శ్రీనివాస్, నిరుటి సురేష్, నరేష్, సందీప్, మహిళ నాయకురాళ్లు, జిల్లా పార్టీ నాయకులు, ఆయా గ్రామపార్టీల అధ్యక్షులు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-ఆరు పథకాలు ప్రజల చేరువలో...**
**-కేసిఆర్‌వి మాటల గారడి తప్పా చేసింది శూన్యం**
**-టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి**

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరురోజులు దగ్గర్లోనె ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్యాల గ్రామంలో ఆయన నివాసంలో ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ.. రాహల్‌గాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలకు ప్రజల్లో మంచి స్పందన వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వసనీయతను చురగొన్నదన్నారు. తెలంగాణ వచ్చాక కేసిఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకోవడానికి సరిపోయిందని, ధనిక రాష్ట్రాన్ని అప్పులరాష్ట్రంగా మార్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 1200మంది అమరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణలో ఏ ఒక్కరికి న్యాయం జరుగలేదన్నారు. నిరుద్యోగులను నిండా ముంచాడని, లీకెజిల ప్రభుత్వంగా అభివర్ణించక తప్పదన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇస్తే లక్షల కోట్లను ముట్టగట్టుకున్నారని, నీళ్ల, నిధులు, నియామకాలతో ఆరంభమైన తెలంగాణ ఉద్యమం ఆ ఊసే లేకుండా నిరుద్యోగల పాలిట శాపంగా మారాడన్నారు. తెలంగాణలో ఉన్న మేధావులు, యువకులు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ సౌమ్యుడని, డాక్టర్‌గా పేరు ప్రఖ్యాతలు గాంచిన వ్యక్తి అని ఆయన గెలుపును ఎవరు ఆపలేరన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగించడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అవకాశం ఇస్తే ప్రజల మనిషిగా పనిచేస్తా

*-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్*

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త*

రాబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే నిత్యం ప్రజల మనిషిగా పనిచేస్తానని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. సీటు కేటాయించిన తర్వాత ఆదివారం తొలిసారిగా జిల్లాకు వస్తున్నందున మండలంలోని కంబాలపల్లిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, గ్రామస్థులు బ్రహ్మరథం పట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకై



కృషిచేస్తానన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# బెల్టు షాపులపై పోలీసుల దాఢులు



*గార్ల, అక్టోబర్29 ప్రభాతవార్త:*

మద్యం బెల్టుషాపులపై పోలీసులు దాఢులు చేసిన సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధి పుల్లూరు పంచాయితీ లింగ్యాతండాలోని ఓకిరాణం షాపులో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా అమ్మకానికి నిల్వఉంచిన 15బీరుబాటిల్స్, మద్యంబాటిల్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. సంబందిత షాపుయజమాని బోడలక్ష్మణ్‌పై కేసునమోదు చేసినట్లు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

# చికిత్సపొందుతూ యువకుడు మృతి

*గార్ల, అక్టోబర్29 ప్రభాతవార్త:*



ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందిన విషాదసంఘటన ఆదివారం మండలంలో జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కోట్యానాయక్ తండా గ్రామానికి చెందిన మూడ్ దేవేందర్(28) యువకుడు ఈనెల13న ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్తుండగా మంచుకొండ సమీపంలో ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందాడు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులను పోషించాలని అనుకున్న కొడుకుకాస్త కానరాని లోకాలకు వెళ్ళడాని తల్లిదండ్రులు మృతదేహంపై పడిరోదిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించాయి. యువకుడు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# లంబాడిజాతిని ఆదివాసులు అర్థం చేసుకోవాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్*



లంబాడి జాతిని ఆదివాసులు రాజ్యాంగవరంగా, సమాజ పరంగా అర్థం చేసుకోవా లని లంబాడి హక్కులపోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో 300సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో లంబాడిలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఆధారాలు ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లా గుత్తిలో సేవాలాల్ మహరాజ్ స్వస్థలం ఉందన్నారు. ఆదివాసిలు చరిత్రను వక్రీకరించి వాస్తవాలను పక్కనబెట్టి కేవలం లంబాడిలను టార్గెట్ చేసి ఎస్.టి రిజర్వేషన్ నుండి తొలగించాలని అనడం సరైంది కాదన్నారు. కొంతమంది ఆదివాసి నాయకులమని ఎం.ఎల్.ఏ, ఎంపిలుగా చెలామణి అయి తమ స్వార్ధ రాజకీయాల కోసం దశాబ్ధాల నుండి సొదరులుగా జీవిస్తున్న మనల్ని విడదీయడానికి చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని దీన్ని ఆదివాసిలు గమనించాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# డాక్టర్ మురళినాయక్‌కు ఘనస్వాగతం

నెల్లికుదురు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మానుకోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ మురళినాయక్‌ను ప్రకటించబడిన తరువాత నేరుగా నెల్లికుదురు మండల కేంద్రం మీదుగా వెళ్తున్న క్రమంలో కేవలం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్న అనందం అంతు లేకుండా పోయింది. మండలంలోని కాచికల్. రామన్నగూడెం క్రాస్‌రోడ్డునుండి బారీగా ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తాకిడితో సందడిగా మారింది. ఇదే ఊపుతో కాచికల్ నుండి రోడ్డుమార్గంగా మండల కేంద్రం నెల్లికుదురు వరకు వచ్చేవరకు మండల కేంద్రంలో గుమికూడిన నాయకులు, కార్యకర్తలు అందరు ఒకే సారి కలువడంతో ఉప్పెనలా దాదాపు 3వేలకు పైగా 4వేల లోపు జనసందడి ఎక్కువైంది దీనితో ఏనాడు ఊహించని విధంగా అంబేద్కర్ సెంటర్లో కనీసం నిలవడానికి పట్టువాలలేనంత పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్, నాయకులు కార్యకర్తల కేరింతలు, జై కాంగ్రెస్... జైజై డాక్టర్ మురళినాయక్, జై రేవంత్‌రెడ్డి నినాదాల మద్య స్థానిక అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రవేశపెట్టిన



మేనిఫెస్టోను గడుగడుపకు తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, మహబాద్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ఇచ్చిన తల్లిసోనియమ్మకు, జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి కానుకగా ఇవ్వాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, కాసం రంజిత్‌రెడ్డి, ఇట్టి దేవేందర్‌రెడ్డి, మద్ది రాజేష్, పులి వెంకన్న, మంచాల శ్రీశైలంలతో పాటు మండల, జిల్లా, వివిద గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మురళినాయక్ టికెట్ ప్రకటించిన తరువాత మొదటిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి విచ్చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మంగళహా రులతులతో ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా మురళినాయక్ మాట్లాడుతూ.... తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి కానుకగా ఇచ్చేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. ఇనుగుర్తి మండలం ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన ఉద్యమాలే కారణమన్నారు. మండలం ఐనప్పటికి కేవలం తహశీల్దార్ కార్యాలయం తప్ప, మిగితా కార్యాలయాలు లేవన్నారు. తనను గెలిపించుకుంటే శాశ్వత కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్, కొట్టం మహేందర్‌రెడ్డి, శ్యామ్, గుజ్జునూరి బాబురావు, గంజి దేవేందర్‌రెడ్డి, వెంకన్న, రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో అన్ని మతాలకు సముచిత స్థానం

**-చర్చిలో ప్రత్యేక ప్రార్థనల**

**కార్యక్రమంలో పాల్గొన్న రేగా**

సారపాక, ప్రభాతవార్త :

ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయితీలోని కల్వరి మార్గం గ్లోరియస్ చర్చి నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. రేగాను పాస్టర్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని మతాలకు సముచిత స్థానం ఇచ్చి అందరిని గౌరవించిందిని ఆయన అన్నారు. బిఆర్ఎస్



ప్రభుత్వం ప్రతి మతానికి ప్రత్యేక గుర్తింపుని ఇచ్చింది. అని ఆయన పేర్కొన్నారు. నేటి కాలంలో క్రీస్తు బోధనలు ఆచరణీయమని తెలిపారు. శత్రువునైన క్షమించే గొప్ప గుణం ఉండాలని క్రీస్తు బోధించారిని సాటి మనుషుల పట్ల ప్రేమ కరుణ సహనం అనే దయా గుణాలు అనివార్యమైందని అన్నారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెసోల్లు వలస పక్షులు,మాటలు నమ్మొద్దు

**మోసపోతే గోసపడుతరు :**

**ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

నెల్లికుదురు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

కాంగ్రెస్ నాయకులు వలస పక్షులాంటి వారని, వారి మోసపు మాటలను ప్రజలు నమ్మొద్దని, మాటలకు మోసపోతే గోసపడుతరని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని వావిలాల గ్రామం నుండి ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇంటింటి ప్రచార యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ అభివృద్ది కేవలం ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు రావాలంటే మూడోసారి ముఖ్య మంత్రిగా కేసిఆర్‌ను, మానుకోట ఎమ్మెల్యేగా శకర్‌నాయక్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాగ ఆదివారం నిర్వహించిన ప్రచారం యాత్ర



వావిలాల, రాజ్యతండ, బోటిమీది తండ, నర్సింహులగూడెం, కాశ్యతండ, హేమ్లా తండాల శివారు తండాల్లో సాగగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవి, మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకటరెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, బత్తిని అనీల్‌గౌడ్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, కసరబోయిన విజయ్, చిర్ర యాకాంతం గౌడ్, బొజ్జానాయక్, మద్దెల రాజేష్, ఎడ్ల మహేష్ అయా గ్రామాల సర్పంచ్‌లు బొల్లెపల్లి శ్రీనివాస్, పార్టీ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, అయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

### గడపగడపకూ కాంగ్రెస్, పల్లెపల్లెకు జాన్సమ్మ

పెద్దవంగర, అక్టోబర్29, ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బండారి వెంకన్న ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్.. పల్లెపల్లెకు జాన్సమ్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటి పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో యశస్వినిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, దంతాలపల్లి రవి, జాటోతు వెంకన్న, పల్లపు శ్రీనివాస్, బీసు హరికృష్ణ, అనపురం వినోద్, బాషబోయిన యాకయ్య, ముత్తినేని సోమేశ్వర్, సోమనర్సయ్య, ఎల్లయ్య, సంపత్‌కుమార్, భాస్కర్, రవి, సుగుణమ్మ, వెంకటసోములు తదితరులు పాల్గొన్నారు.

### ఆడబిడ్డను ఆశీర్వధించాలి

**ఎర్రబెల్లికి ఓటమి రుచిచూపాలి**

**నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి**

తొర్రూరు రూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గానికి సేవ చేసేందుకు వచ్చిన ఆడబిడ్డను ఆశీర్వదించాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిని యశస్వినిరెడ్డితో కలసి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి హైదరాబాద్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపించేందుకు తన మద్దతు ఉంటుందని, ప్రచారంలో భాగంగా పాలకుర్తికి వస్తానని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి హామి ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. తనకు పౌరసత్వం రాకుండా చేస్తే ఫ్లైట్ ఎక్కి అమెరికా వెళ్తానని అనుకున్నారని కాని తన పట్టుదలను గుర్తించలేదన్నారు. తాము రాజకీయాల్లోకి వచ్చింది డబ్బు సంపాదించుకోవడానికి కాదని సేవ చేసేందుకు మాత్రమే వచ్చామన్నారు. పాలకుర్తిలో గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్పా ఎర్రబెల్లి ఇన్నేళ్లలో చేసిందేమి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి తన కోడలు యశ్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ 30ఏళ్లుగా మంత్రిగా పనిచేస్తున్న ఎర్రబెల్లి 26 ఏళ్ల నా చిన్నకోడలు యశ్విని రెడ్డి చేతిలో ఓడిపోతున్నారని జోస్యం చెప్పారు. వారి వెంట మాజీ మంత్రి షబ్బీర్‌అలీ, రాజా రామ్మోహన్‌రెడ్డి ఉన్నారు.

### శ్రీ సాయి నాథుడి సేవలో ఎమ్మెల్సీ తాతా మధు, డాక్టర్ తెల్లం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలం కాలేజీ సెంటర్‌లో గల శ్రీ సాయిబాబా వారి మందిరానికి ఆదివారం ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్‌రావు సందర్శించారు. బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ వారి ఇరువురిని శాలువాలతో సత్కరించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌పార్టీకి పిఎసిఎస్ చైర్మన్ రాజీనామా

**బొల్లెపెల్లి సర్పంచ్ సహా పలువురు ఆయన వెంటే**

**పార్టీ మీద కోపం కాదు...**

**ఎమ్మెల్యే పట్ల అసంతృప్తి**

**విలేకరుల సమావేశంలో వెల్లడి**



*గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

గత కొంతకాలంగా బిఆర్ఎస్‌పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి ఎట్టకేలకు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆదివారం బొల్లెపెల్లి సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు పలువురు ఆపార్టీ శ్రేణులతో కలిసి గూడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ నిర్ణయాన్ని బహిర్గతం చేసారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు వెలువడిన తర్వాత లింగారెడ్డి తన అనుచరగణంతో పాటు మరి కొంతమంది స్థానిక ఆ పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్‌ను వీడుతున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. కాంగ్రెస్‌లోనో బిజెపిలోనో చేరుతున్నట్లు కూడా స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ కూడా జరిగింది. మానుకోటలో సిఎం సభకు ముందు వరకు కూడా ఆయన తన అభిప్రాయాన్ని గుంబనంగానే ఉంచారు. పార్టీని వీడబోనని కాకుంటే కార్యకలాపాలకు దూరంగా ఉంటానని చెపుతూ వచ్చారు. ఆ తర్వాత సిఎం సభకు ఆయన స్వగ్రామమైన బొల్లెపెల్లి నుండి బిఆర్ఎస్ శ్రేణులు వెళ్లకుండా దూరంగా ఉండిపోయారు. దీనిపై మరోమారు స్థానికంగా చర్చ జరుగుతున్న క్రమంలోనే లింగారెడ్డి ఆదివారం ఉన్నఫళంగా తాను బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించి అందరిని ఆశ్చర్యానికి గురి చేసారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీపై తనకెలాంటి కోపం లేదని కేవలం మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మీద తనకు మంచి అభిప్రాయం లేదని, మళ్లీ ఈ ఎన్నికల్లో ఆయనకే పార్టీ టికెట్ ఇవ్వడంతో తాను పార్టీకి దూరంగా ఉండాల్సి వచ్చిందన్నారు. అయితే పార్టీలోనే కొనసాగుతూ తటస్థంగా ఉండి నలుగురితో మాట పడడం ఇష్టం లేకనే పార్టీని వీడుతున్నట్లు ఆయన తెలిపారు. బొల్లెపెల్లి సర్పంచ్ లావుడ్య సునిత, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ గ్రామ అధ్యక్షుడు అన్న వెంకన్న, రాజనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కస్నాతో పాటు ఈ రెండు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్‌పార్టీ వారంతా ఈరోజు ఆ పార్టీకి రాజీనామా చేయడం జరుగుతున్నదని వెల్లడించారు. అయితే ప్రస్తుతం తాము ఏ పార్టీ కండువా కప్పుకోవడం లేదని, గ్రామస్తులందరూ ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాతనే వేరే పార్టీలో చేరే విషయాన్ని నిర్ణయించుకుంటామని తెలిపారు. అది ఎన్నికల ముందైనా, తర్వాతైనా జరగొచ్చన్నారు. ఇదిలా ఉండగా లింగారెడ్డికి ప్రధాన అనుచరులుగా ఉన్న అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు ప్రధాన వ్యక్తులు కూడా త్వరలో ఆయన బాటలోనే నడిచే అవకాశం ఉందని చెప్పుకుంటున్నారు.

**బిజెపి, కాంగ్రెస్ మంతనాలు...**

బిఆర్ఎస్‌పార్టీని వీడిన పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డితో పాటు ఆయన వెంట పార్టీ నుండి బయటకు వచ్చిన వారిని తమ తమ పార్టీల్లోకి ఆహ్వానించే ప్రక్రియకు తెరలేపిన బిజెపి, కాంగ్రెస్‌పార్టీలు ఆ దిశగా మంతనాలు ప్రారంభించాయి. ఇప్పటికే గత కొన్ని రోజులుగా బిజెపి నాయకులు లింగారెడ్డిపై దృష్టి సారించి పావులు కదుపుతున్నట్లు తెలుస్తుండగా తాజాగా ఆదివారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు కూడా లింగారెడ్డిని కలిసి మాట్లాడినట్లు తెలుస్తున్నది. ఎన్నికల వేళ ఈ అంశం ప్రాధాన్యతను సంతరించుకుందనే చెప్పాలి. స్వతహాగా రాజకీయ పలుకుబడి గల వ్యక్తిగా పేరున్న లింగారెడ్డిని ఆకర్షించేందుకు ఈ రెండు పార్టీలు తమదైన శైలిలో ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే లింగారెడ్డితో పాటు బిఆర్ఎస్‌కు ఇంతకాలంగా దూరంగా ఉన్న మాజీ జెడ్పీటీసి సభ్యుడు నాయిని ధర్మారెడ్డి నాలుగు రోజుల క్రితమే బిజెపి కండువా కప్పుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో లింగారెడ్డి చూపు ఏ పార్టీ వైపు అన్నది ప్రశ్నార్థకంగా ఉండిపోయింది.

# మురళీనాయక్‌కు భారీ సంఖ్యలో స్వాగతం

**కొమురంభీం, అంబేడ్కర్‌లకు నివాళులు**



*గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిత్వంతో తొలిసారిగా ఆదివారం గూడూరు మండలానికి విచ్చేసిన డాక్టర్ మురళీనాయక్‌కు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు వెళ్లే ఆలోచనతో ఆదివారం తన పర్యటన ఖరారు చేసుకున్న మురళీనాయక్ షెడ్యూలు ప్రకారం మధ్యాహ్నాం 1.30 గంటలకే గూడూరుకు రావాల్సి ఉండగా సాయంత్రం నాలుగు గంటల తర్వాత చేరుకున్నారు. అప్పటి వరకు మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు పాకాల వాగు వద్ద మురళీనాయక్ రాకకోసం వేచి ఉండి ఆయన రాగానే ఘన స్వాగతం పలికి బాణాసంచా పేల్చారు. మార్గమధ్యంలోని తీగలవేణి, నాయకపల్లి, బొల్లెపెల్లి గ్రామాల వద్ద కూడా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికి మురళీనాయక్‌ను అనుసరించారు. పాకాల వాగు నుండి భారీ ర్యాలీతో బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్న మురళీనాయక్ తొలుత కొమురభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు మండలం నుండి గూడూరు మండలం వరకు కూడా తన కొరకు తరలి వచ్చిన జనాన్ని చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారన్నారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధులతో పాటు జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

**స్వాగతానికి దూరంగా ఉన్న బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు....**

గూడూరు మండలానికి ఆదివారం చేరుకున్న పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మురళీనాయక్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికిన ప్రక్రియకు పార్టీ బ్లాక్, మండల అధ్యక్షులు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్‌లతో పాటు ఆ వర్గానికి చెందిన పలువురు నాయకులు దూరంగా ఉన్నారు. బలరాంనాయక్ వర్గంగా కొనసాగిన ఈ నాయకులు ఆయనకు టికెట్ రాకపోవడంతో జీర్ణించుకోలేని పరిస్థితిలో ఉండి టికెట్‌తో వచ్చిన మురళీనాయక్‌ను తమంతతాముగా కలిసేందుకు ఇష్టపడకనే వారు దూరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. పార్టీ అభ్యర్థిత్వంతో వచ్చిన మురళీనాయక్ అందరిని కలుపుకుపోయే విధంగా తమతో మాట్లాడిన తర్వాతనే ఆయనతో కలిసి పని చేయాలని వారొక నిర్ణయానికొచ్చినట్లు తెలుస్తున్నది. అయితే దీనిపై మురళీనాయక్ కూడా సానుకూలంగా స్పందించడం గమనార్హం. తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడినపుడు అందరినీ కలిసి మాట్లాడి తమతో కలుపుకున్న తర్వాతనే తదుపరి కార్యాచరణను కొనసాగిస్తామని స్పష్టం చేసారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి శివారులోని కలకత్తతండా, కేశ్యాతండాల నుండి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందినవారు పలువురు ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు మండలపార్టీ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ప్రకటించారు. రెండు తండాలకు చెందిన వాంకుడోతు సోమన్న, దారావత్ గోల్యా, వాంకుడోతు శ్రీను, వాంకుడోతు సురేష్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరినట్టు తెలిపారు. కాగా స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువాలు కప్పినట్లు ఆయన తెలిపారు.



మండల కార్యదర్శి బీరం శ్రీపాల్ా ఒడ్డి, శివరాత్రి సంపత్, చంటి స్వామి, మండల మల్లేష్, రాసమల్ల యాకయ్య, కన్నెబోయిన వెంకన్న, సమ్మెట శ్రీనివాస్, శ్రీనివాస్, రసూల్, కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు. కొత్తగూడ. గంగారం. కేసముద్రం

## మద్యం బెల్టు షాపులపై దాడులు

**వైన్స్ షాపుల తనిఖీలు**

*గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మద్యం స్వాధీనం చేసుకుంటున్న సిఐ

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కొత్తగూడెం మండలంలోని రేన్యాతండా, ఓటాయి గ్రామాల్లో నిర్వహిస్తున్న మద్యం బెల్టుషాపులపై ఆదివారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లీటర్ల బీరు, 2 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని సంబంధిత బెల్టు షాపుల నిర్వాహకులు రేన్యాతండాకు చెందిన మాలోతు గణేష్, ఓటాయికి చెందిన రాదారపు భిక్షపతి, మండల రాంచంద్రులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కొత్తగూడ మండల కేంద్రంలోని మద్యం దుకాణాలను తనిఖీ చేసి స్టాకు వివరాలు, మద్యం నాణ్యతను పరిశీలించినట్లు సిఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం దుకాణాల వారు నియమ నిబంధనలకు అనుగుణంగా మద్యం అమ్మకాలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. తమ స్టేషన్ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలపై నిఘా ఉంచామని, ఎలాంటి అవకతవకలకు, అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ భిక్షపతి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి శివారు వడ్డెరగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి రామక్క ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు కటార్‌సింగ్, చీదురు వెంకన్న, ఎస్ రాంచందర్, ఎండి రహీం, రాములు, విజయ్, బోడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

*గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని, పదేళ్లుగా మోసపోతున్న ప్రజలు ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నారని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. మండలంలో కొనసాగుతున్న తన ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా ఆదివారం పొనుగోడు, మట్టెవాడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల ప్రజలను కలిసి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి అందిస్తున్న నిధుల ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈసారి రాష్ట్ర ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. స్థానికుడినైన తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్‌తో పాటు మెరెడ్డి సురేందర్, గుగులోతు రాంబాబు, మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డి, మేర్గు మల్లయ్య, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపిలో చేరికలు....**

మండలంలోని పొనుగోడు, చిర్రకుంటతండా, మచ్చర్ల గ్రామాల నుండి బిఆర్ఎస్‌కు చెందిన ఓ వార్డు మెంబర్‌తో పాటు పలువురు ఆదివారం బిజెపిలో చేరినట్లు హుసేన్‌నాయక్ ప్రకటించారు. తన ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో పార్టీలో చేరిన వారికి కాషాయ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. పొనుగోడు, చిర్రకుంటతండాలో మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో తమ పార్టీలో చేరినట్లు తెలిపారు.

# సింగరేణి కార్మికులకు సేవ చేసే భాగ్యం కలిగించండి

## టీబీజీకేఎస్ సమావేశంలో ఎంఎల్ఎ గండ్ర

భూపాలపల్లి, అక్టోబర్29, ప్రభాతవార్త

రెండు పర్యాయాలు గెలిచి సింగరేణి కార్మికులకు సేవ చేసే భాగ్యం దక్కిందని, మరో మారు గెలిస్తే మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం టీబీజీకేఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడారు. భూపాలపల్లి పట ్టణంలో అత్యధికంగా సింగరేణి కార్మికులు ఉన్నారని, రెండు సార్లు గెలిచిన క్రమంలో రెండు వేల ఇళ్లను నిర్మించి ఇవ్వటం జరిగిందన్నారు. భూపాలపల్లి ఏరియాలో డిస్మిస్ అయిన కార్మికులను సీఎం ప్రత్యేక చొరవతో తిరిగి విధులకు తీసుకొని రావటం జరిగిందని





వెల్లడించారు. గని కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే నేరుగా గనిలోకి వెళ్లి పరామర్శించామని అన్నారు. ఇటీవల ఇద్దరు కార్మికులు గని ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలను ఇప్పించామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా కార్మికులకు లాభాల వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని, ప్రతి కార్మికుడు ఒక ఎంఎల్ఎ అభ్యర్థిగా భావించి గ్రామాలు, గనుల వద్ద ప్రచారం చేసి గెలి పించాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన కార్మి కులను బదిలీ వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అమలు చేయించటం జరిగిందని ప్రకటించారు. ప్రతి టీబీజీకేఎస్ కార్మిక నాయకులు ప్రతి గనికి ఒక్కరు చొప్పున బాధ్యత తీసుకొని కారు గుర్తును గెలిపించుటకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జీ బస్వరాజు సారయ్య, టీబీ జీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు చల్ల జక్కిరెడ్డి, సదానందం, మెతుకుపల్లి సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

### పట్టణ అభివృద్ది జరగాలంటే మరో సారి గెలిపించండి

భూపాలపల్లి పట్టణ అభివృద్ది మరింత జరగాలంటే తనను మరో మారు అసెంబ్లీకి పంపాలని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి నియోజక వర్గ ప్రజలను కోరారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగా ణలో 24 గంటల పాటు రైతులకు కరెంట్ సరఫరా చేస్తుండగా కాంగ్రేస్‌కు చెందిన నాయ కులు కర్నాటక మాదిరిగా 3 లేదా 5 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తామని ప్రకటనలు చేస్తు న్నారని అటువంటి ప్రభుత్వం మనకు అవసరమా అని ప్రశ్నించారు. కర్నాటకకు చెందిన మంత్రి డికే శివకుమార్ ఇటీవల ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ తమ రాష్ట్రంలో మూడు గంటల విద్యుత్ మాత్రమే ఇవ్వటం సాధ్యపడుతుందని అన్నారని, అదే విధంగా రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని ప్రకటనలు చేశారని, కాంగ్రేస్‌కు చెందిన నాయ కులు విరుద్ద ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు నిరంతరం విద్యుత్‌ను ఇచ్చే సీఎం కేసిఆర్ లాంటి వారు తెలంగాణకు మరో మారు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గ్యారంటీల పేరుతో కాంగ్రేస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని, ఇటువంటి వారి మాటలు నమ్మి అందకారంలోకి రావద్దని సూచించారు. సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్టం అన్ని రంగాల్లో గణనీయంగా అభివృద్ది సాధించిందని, మరో మారు అవకాశం ఇస్తే మరింత అభివృద్ది జరుగుతుందని గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంఎల్సి బస్వరాజు సారయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గోన్నారు.

# గ్రీవెన్స్‌డే రద్దు

మహబూబాబాద్, అక్టోబర్29, ప్రభాతవార్త

జిల్లాలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే ఈ నెల 30 సోమవారం రోజు అనివార్య కారణాల వల్ల రద్దుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శశాంక ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి ధరఖాస్తులు అందించేందుకు రావొద్దని సూచించారు.

# టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో చేరికలు

## కాంగ్రేస్‌లో చేరిన ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మన్ మాజీ మండల అధ్యక్షులు కూరేళ్ల రామాచారి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

వెంకటాపూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత, బిఆర్ఎస్ నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కూరేళ్ల రామాచారి, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమార స్వామి, జీవ వైవిధ్య జిల్లా డైరెక్టర్ రెడ్డి శంకర్, బమాండ్ల పల్లి అనిల్‌తో పాటు పలువురు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరారు. కాంగ్రేస్ పార్టీలో చేరేందుకు హైదరాబాద్‌కు వచ్చిన వారిని రేవంత్ రెడ్డి కాంగ్రేస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మిల్కూరి ఐలయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, వంచ రిషికేష్ రెడ్డి, రెడ్డి రామక్రిష్ణతో పాలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్లు

## -ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, అక్టోబర్29, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్లని వారికి ఎల్లవేళలా



అందుబాటులో ఉండి సేవ చేసే బాగ్యం మరోసారి కల్పించాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని గిరిపురం గ్రామంలో శాస్త్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 150మంది కార్యకర్తలు టిఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్‌లోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ఎన్నికల్లో నిలబడేందుకు అభ్యర్థులు కరువయ్యారన్నారు. ముచ్చటగా మూడవసారి కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్, వెంకన్న, బద్రు, లింగయ్య, నెహ్రు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు పెద్ద కొలువు ..!

**-చదువుల తల్లి వరించినా పొరుగు దేశాలకు వెళ్ళలేని దుస్థితి**

**-ఎంబీబీఎస్‌లో సీటు వచ్చిన ఆనందంలో తల్లిదండ్రులు**

**-లక్ష్మీకటాక్షం వరించిన ఇందిరానగర్ చెందిన ఆ కుటుంబం**

**-ముదిరాజ్‌ల కుటుంబంలో వెల్లువిరిసిన ఆనందం**

**-ఆ యువకుడిని అభినందించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క**

**-ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్‌లు వినతి**

మేడారం, ప్రభాతవార్త :

పేదింటి బిడ్డను చదువుల తల్లి వరించింది. పేదరికంలో జన్మించిన బండి అభిషేక్ అనే యువకుడికి ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యం ఉంది. ఖాయకష్టం చేసి తల్లిదండ్రులు చదివించారు. ప్రతిభావంతుడైన యువకుడికి ఈ ఏడాది ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. హైద్రాబాద్‌లోని ఆసిఫాబాద్, మెడికల్ కాలేజీలు సీటు వచ్చింది. ట్రైనింగ్‌కు వెళ్ళాలంటే డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. పేదింటి బిడ్డ డాక్టర్ అయ్యాడని తల్లిదండ్రులు ఆనందపడుతూ ట్రైనింగ్‌కు వెళ్లేందుకు డబ్బులు లేక కన్నీటి పర్యంతం అయ్యారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం ఇందిరానగర్‌కు చెందిన బండి రమా శ్రీనివాస్ ఒక్కగానొక్క కొడుకు ఉన్నత చదువులు చదివించి పెద్ద ఉద్యోగం చేయాలనే లక్ష్యం నెలకొంది. ఈ క్రమంలో పేద కుటుంబం అయినప్పటికి పిల్లలను చదివించడంలో తల్లిదండ్రులు ఎంతో శ్రమ పడుతున్నారు. ఆ పిల్లలను చదువుల తల్లి వరించింది. ఈ విషయం



తెలుసుకుని ప్రభాతవార్త ప్రతినిధి ఆ ఇంటిని సంద ర్శించాడు. అతనితో తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ ఆణి ముత్యాన్ని ఆదుకుని ఆర్థిక సహాయం చేయా లని తల్లిదండ్రులు కోరు తున్నారు. పేద కుటుం బంలో జన్మించిన అభిషేక్‌కు ఎంబీబీఎస్‌లో సీటు వచ్చిందని ఈ విష యం తెలియగానే చుట్టు పక్కల గ్రామాల వాళ్ళంతా ఆనందపడి అభినం దించారు.

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

## - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ని మూడోసారి గెలిపిస్తాయని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని 19వ వార్డుకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువత చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఆరవై ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళ పక్షపాతి అని మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలైన ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారకర్, ఒంటి మహిళలకు పింఛన్లు, కేసిఆర్ బీమా, ప్రతి ఇంటికి దీమా, అందరికి సన్నబియ్యం, ఆసరా పెన్షన్లు పెంపు, దివ్యాంగుల పెన్షన్‌పెంపు, 400 రూపాయల గ్యాస్‌సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమనం అని ఆరోగ్యశ్రీ గరిష్టపరిమితి 15లక్షల పెంపు చేయడం లక్ష డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, అర్హులైన పేద మహిళలందరికి ప్రతి నెల 3వేల రూపాయలు జీవనభృతిని అందించడం, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఎం చేయబోతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆదివారం పరకల మున్సిపల్ విలీన సీతారాంపురం గ్రామ చెక్‌పోస్టు వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ఎన్సిపిటీం అధికారి శేషాంజన్‌స్వామి ఆధ్వర్యంలో ఎస్ఐలు రవీందర్, సత్య నారయణ, సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శేషాంజన్ స్వామి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక



వ్యక్తి వద్ద 50వేల రూపాయలకు మించి నగదు ఉండరాదని ఉన్నచో తగిన రశీదుతో చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సీటీం వీడియో గ్రాఫర్ కోగేపాక భాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు